



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY






సంపుటి 10 | సంచిక 223 | కర్నూలు | గురువారం సెప్టెంబర్ 11 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi





## సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం: సీఎం చంద్రబాబు

అనంతపురం, సెప్టెంబర్ 10:(శ్రీచక్ర) 2024 ఎన్నికలు చరిత్రను తిరిగరాశాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బుధవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ సభ రాజకీయాలు, ఓట్లు కోసం కాదన్నారు. 15 నెలల పాలనలో ఇచ్చిన మాట నిలబెట్టున్నామని చెప్పేందుకే ఈ సభను ఏర్పాటు చేసినట్లు సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని చెప్పేందు తాము అనంతపురానికి వచ్చామన్నారు.సూపర్ సిక్స్ పథకాలను– సూపర్ హిట్ చేశారని చెప్పడానికే ఈ విజయోత్సవ సభను నిర్వహిస్తున్నామన్నారు. సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదని.. బాధ్యతగా ప్రజలకు ఇచ్చిన హామీలఅమలు అనిఅభివర్ణించారు. 57 శాతం మంది ప్రజలు ఓట్లేశారని.. 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చిందని.. 164 సీట్లు కూటమికి ఇచ్చి ప్రతిపక్షానికి హోదా కూడా లేకుండా చేశారని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గత పాలకులు ప్రజా వేదికను కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టి రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందన్నారు. అవినీతి అక్రమాలు, అప్పులు, తప్పుడు కేసులతో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన పెట్టుబడులను తరిమేసి.. రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వం దాదాపు 93 పథకాలను నిలిపి వేసిందని గుర్తు చేశారు. పేద, మధ్య తరగతి జీవితాలను మార్చేందుకు సూపర్ సిక్స్ గా హామీ ఇచ్చాం. అధికారంలోకి

## భారత్–అమెరికా టారిఫ్ చర్చలు త్వరలో తిరిగి ప్రారంభం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10(శ్రీచక్ర) : భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంపై ఆరవ రౌండ్ చర్చలు త్వరలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చర్చలు ఆగస్టు చివరి వారంలో జరగాల్సి ఉండగా, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దిగుమతులపై 50 శాతం సుంకం విధించిన తర్వాత ఈ చర్చలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఈ చర్చలు తిరిగి మొదలవ్వబోతున్నాయి. భారత్, అమెరికా ట్రేడ్ టారిఫ్ చర్చలు పునఃప్రారంభమవుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో ధృవీకరించారు. రెండు దేశాల 'వాణిజ్య అడ్డంకులను పరిష్క రిం చడానికి చర్చలు కొనసాగిస్తు న్నాయి' అని ట్రంప్ తెలిపారు.' రాబో యే కొన్ని వారాల్లో నా మంచి స్నేహితుడు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడటానికి నేను ఎదురు చూస్తున్నాను. మన రెండు గొప్ప దేశాలకు విజయవంతమైన ముగింపుకు రావడంలో ఎటువంటి ఇబ్బంది ఉండదని నేను కచ్చితంగా భావిస్తున్నాను!' అని ఆయన ట్రంప్ ఉద్ఘాటించారు. అయితే, ట్రంప్ సందేశంతో భారత ప్రధాని నరేంద్రమోదీ సానుకూల దృక్పదాన్ని కనబర్చారు. భారత్, అమెరికా ట్రేడ్ టారిఫ్ చర్చలు ఫలప్రదం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. అదే సమయంలో ట్రంప్ కు మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఇలా ఉండగా, అమెరికాకు చెందిన వ్యవసాయ, పాడి పరిశ్రమకు సంబంధించిన ఉత్పత్తులు భారత మార్కెట్లలోకి అనుమతివ్వాలని ట్రంప్ పదే పదే డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈ అంశంపై తన వైఖరికి కట్టుబడి ఉండాలని భారత్ భావిస్తోంది. చౌకైన అమెరికన్ వస్తువులు భారత మార్కెట్లలోకి ప్రవేశిస్తే, ఇక్కడి రైతులు, ఆయా పరిశ్రమలు నీరుగారిపోయే ప్రమాదం ఉందని ప్రధాని మోదీ భావిస్తున్నారు. దేశంలో కోట్లాది మంది రైతులు, పశువుల పెంపకందారులు, మత్స్యకారులు, ఇంకా మహిళల జీవనోపాధికి ముప్పు వాటిల్లుతుందని భావిస్తున్న భారత్ ట్రంప్ డిమాండ్ కు తలొగ్గడంలేదు. దేశంలో ఎక్కువ మందికి ఈ ఉత్పత్తులే జీవనాధారం కావడంతో భారత్ సర్కారు ఈ అంశంపై అమెరికాకు తలొగ్గకూడదని గట్టి పట్టుదలతో ఉంది.




అనంతపురం(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజా శ్రేయస్సు కోసం.. ప్రజలకు ఇచ్చిన మాట కోసం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అనంతపురంలో నిర్వహిస్తున్న సూపర్ సిక్స్ – సూపర్ హిట్ బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపా రు. ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా అమలు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామసభలు నిర్వహించామని గుర్తు చేశారు.




అనంతపురం:(శ్రీచక్ర) మెడికల్ కాలేజ్ అంటే ఏంటో తెలియని జగన్.. వాటి గురించి మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు. భూమి ఇవ్వగానే అది మెడికల్ కాలేజ్ అయిపోదని తెలిపారు. అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ విజయోత్సవ సభలో ఆయన మాజీ సీఎం జగన్‌పై విమర్శలు గుప్పించారు. 17 మెడికల్ కాలేజీలు ఉంటే ఒక్కటి మాత్రమే పూర్తయిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం మెడికల్ కాలేజీలకు పునాదులు వేసి వదిలేసిందని ఆరోపించారు. అందుకే తమా హయాంలో పీపీపీ విధానం తీసుకొచ్చామని చెప్పారు. మెడికల్ కాలేజీల అంశంపై అసెంబ్లీలో చర్చకు రావాలని వైసీపీకి సవాల్ చేశామని గుర్తు చేశారు. అసెంబ్లీకి వచ్చి చర్చిస్తే ఎవరేం చేశారో తేలిపోతుందన్నారు. గతంలో సిద్ధం.. సిద్ధం.. అన్నారు.. ఇప్పుడు అసెంబ్లీలో చర్చకు సిద్ధమా.. అని చంద్రబాబు ధ్వజమెత్తారు.ఏపీలో వైసీపీ ఉనికి కోల్పోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వైసీపీ ఆఫీసులు మూసేసుకుని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటోందని ఆరోపించారు. వైసీపీ నేతలకు అసెంబ్లీలో చర్చించే దమ్ముందా..? అని సూటిగా.. ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు.. తాము కాదని హితవు పలికారు. వైసీపీ నేతలు అసెంబ్లీకి రాకుండా రప్పా.. రప్పా.. అంటూ రంకెలేస్తున్నారని విమర్శించారు.రప్పా.. రప్పా.. అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.మీ బెదిరింపులకు ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరని పేర్కొన్నారు. గుర్తుంచుకోండి.. ఇక్కడ ఉన్నది అఃఔ, పవన్ కల్యాణ్ అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో హింసా రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. హింసా రాజకీయాలు చేసినవారు ఎక్కడున్నా వదిలిపెట్టమని అన్నారు. వైసీపీ వారు ఫేక్ రాజకీయాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఒంటిమిట్ట, పులివెందులలో ప్రజలు వైసీపీ బెండు తీశారని గుర్తు చేశారు.

## ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు.. ఎప్పుడంటే..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10(శ్రీచక్ర) : ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్ ఘన విజయం సాధించారు. ఆయన ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సెప్టెంబర్ 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ మరికొన్ని గంటల్లో రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది



## కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన..

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



విశాఖపట్నం(శ్రీచక్ర) : పశ్చిమ మధ్య బంగాళఖాతం, ఉత్తరకోస్తా, దక్షిణకోస్తాపైన ఉపరితల ఆవర్తనం కోనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావం వలన రాబోయే 24 గంటల్లో ఉత్తర కోస్తాజిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు పడేటువంటి ఆవకాశం ఉందని హెచ్చరించారు. దక్షిణ కోస్తాలో గుంటూరు, బాపట్ల, కృష్ట, పల్నాడులో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. అటు రాయలసీమలో కూడ అక్కడికక్కడ వర్షాలు పడేటువంటి అవకాశం ఉందని స్పష్టం చేశారు. కోస్తాంధ్ర వ్యాప్తంగా చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడేటువంటి ఆవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాబోయే మూడురోజుల పాటు ఏపీలో పలుచోట్ల భారీ వర్షాలు పడనున్నట్లు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని పేర్కొన్నారు. దూర ప్రయాణాలు ఉంటే వాయిదా వేసుకోవాలని చెప్పుకొచ్చారు. అలాగే సముద్ర తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయనున్నాయన్నారు. మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లకుండా ఉండాలని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించారు.

**రాబోయే 24 గంటల్లో..** కాగా,రాబోయే 24 గంటల్లో వర్షాలు పడే అవకాశం ఉందనివాతావరణ కేంద్రంతెలిపింది.ఈనేపథ్యంలోఏడుజిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలు ఎల్లో అలర్ట్ పరిధిలో ఉన్నాయి. ఈ జిల్లాల్లో మోస్తరునుంచిభారీవర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఎల్లో అలెర్ట్ ప్రకటించిన జిల్లాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించింది.

# సంపాదకీయం

## మొన్న లంక.. నిన్న బంగ్లా.. ఇవాళ నేపాల్!

మొన్న శ్రీలంక, నిన్న బంగ్లాదేశ్, నేడు నేపాల్ ఇలా భారత సరిహద్దులలో ఉండే పొరుగు దేశాలలో ప్రభుత్వాల మీద అక్కడి నాయకుల మీద ప్రజా పోరాటాలు రచ్చకెక్కుతున్నాయి.తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ ప్రజా పోరాటాలతో అక్కడి దేశాధిపతులు రహస్యంగా దేశ సరిద్దులు దాటి పొరుగు దేశాలలో తలదాచుకునే పరిస్థితులకు వస్తున్నారు. దీనంతటి వెనుక దాగున్న కారణాల పై నేడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది.ముందుగా శ్రీలంక విషయానికొస్తే అక్కడ ఆహార ధరలు ఆకాశాన్ని తాకడం, ఇంధన సంక్షోభం, డాలర్ కొరత రావడంతో దేశం ఆర్థిక సంక్షోభంలోకి వెళ్ళిపోయింది. అయితే పెరిగిన ధరలను నియంత్రించడంలో విఫలమైన శ్రీలంక ప్రభుత్వం ప్రజలలో పెరిగిపోయిన వ్యతిరేకతను కూడా అదుపు చేయడంలో చేతులెత్తేసింది.అవినీతి, కుటుంబ రాజకీయాలంటూ రాజపక్సే పాలన్ పై శ్రీలంక ప్రజలలో పెరిగిన వ్యతిరేకత నిరశన గా మారి శ్రీలంక ప్రభుత్వాధిపతుల ఆస్తుల ధ్వంశం వరకు వెళ్ళింది, చివరికి ఆ ప్రజా నిరసనలే హింసగా రూపాంతరం చెంది శ్రీలంక చరిత్రలో ఒక చీకటి అధ్యాయాన్ని రచించింది.ఇక ఆ తరువాత ఈ సంక్షోభంలోకి బంగ్లా ప్రభుత్వం అడుగు పెట్టింది. బంగ్లా విషయానికొస్తే.., ద్రవ్యోల్భవం, పెరిగిపోయిన నిరుద్యోగ సమస్య, దానితో దేశంలో పెరిగిన పేదరికం కలిపి బంగ్లా ప్రజలు పోరాటం బాట పట్టారు.బంగ్లాదేశ్ లోని షేక్ హసీనా ప్రభుత్వం పై అవినీతి ఆరోపణలు ఎక్కువడంతో పాటుగా మీడియా పై నియంత్రణ , ప్రతిపక్ష పార్టీల అణిచివేత తో హసీనా నియంతృత్వ ధోరణి పై బంగ్లా వ్యాప్తంగా నిరశన కార్యక్రమాలు ఉగ్రరూపం దాల్చాయి. దీనితో హసీనా దొంగ చాటుగా బంగ్లా దేశ సరిహద్దులు దాటాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.ఇక చివరిగా తాజాగా ఈ ప్రజా పోరాటాలతో భగ్గుమన్న నేపాల్ వివాదానికొస్తే, ఇక్కడి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, వారి స్వేచ్ఛ పై ప్రభుత్వం విధిస్తున్న నియంత్రణ కలిపి నేపాల్ పార్లమెంట్ తగలబడే వరకు వెళ్ళింది, అలాగే అక్కడి మంత్రుల పై నిరసన కారులు నడి రోడ్ల మీద దాడుల చేసే వరకు పరిస్థితి దిగజారింది.రాజీనామాలు చేసి పారిపోతున్నప్రధానుల జాబితాలో తాజాగా నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి చేరారు. సోషల్మీడియాను బ్యాన్ చేయడంతో రగిలిపోయిన యువత ఉద్యమం చేపట్టారు. దీనికి అవినీతి, నిరుద్యోగం కారణాలు కూడా కలిసి మొత్తంగా యువత సహనం కోల్పోయేలా చేశాయి. దాంతో నేపాల్ అట్టుడికిపోయింది. పార్లమెంట్ ముట్టడికి ప్రయత్నించడంతో ఆర్మీ కాల్పులు జరిపింది. ఇరవై మంది వరకూ చనిపోవడంతో పరిస్థితి పూర్తిగా కట్టు తప్పింది.మంగళవారం ఉదయమే సోషల్ మీడియా బ్యాన్ ను ఎత్తివేస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. కానీ యువత తగ్గలేదు. యువత ఆగ్రహం చూసి నేపాల్ ప్రభుత్వంలోని మంత్రులంతా రాజీనామాల బాట పట్టారు. ప్రధానులు, మాజీ ప్రధానుల ఇళ్ల మీదకు యువత వెళ్లారు. ఇష్టం వచ్చినట్లుగా దాడులు చేశారు. దాంతో ప్రధాని కేపీ శర్మ ఓలీతోనూ ఆర్మీ రాజీనామా చేయించింది. ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. తనను సురక్షితంగా దేశం బయటకు పంపాలని ఓలీ ఆర్మీని వేడుకున్నారు. ప్రస్తుతానికి ఆయనను రహస్య ప్రాంతానికి తరలించారు.ఇలా ప్రధాని రాజీనామా చేసి పారిపోయే పరిస్థితి వచ్చిన భారత్ పొరుగున ఉన్న మూడో దేశం నేపాల్. నేపాల్ దేశంలో పరిస్థితులు దారుణంగా మారిపోతున్నాయి. సామాజిక మాధ్యమాల మీద నిషేధ విధించారు అనే కారణంతో అక్కడ యువత వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. దారుణాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. ప్రైవేటు ఆస్తులను కూడా వదిలిపెట్టడం లేదు. దేశంలో అన్ని ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

# సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం: సీఎం చంద్రబాబు

**మెదటిపేజీ తరువాయి...**

రాగానే ఈ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు.సూపర్ సిక్స్ అంటే అవహేళన చేశారన్నారు. పెన్షన్ల, సూపర్ సిక్స్‌పై నాడు వాళ్లు ఏమన్నారో గుర్తుందా అంటూ ప్రజలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. సూపర్ సిక్స్ అంటే హేళన చేశారన్నారు. పింఛన్ల పెంపు అంటే అసాధ్యమని పేర్కొన్నారన్నారు. పిల్లలందరికీ తల్లికి వందనం అంటే ట్రోల్ చేశారని చెప్పారు. ఇంకా చెప్పాలంటే.. మెగా డీఎస్సీ అవ్వదన్నారు... దీపం వెలగదన్నారు... ఫ్రీ బస్సు కదలదన్నారంటూ గత వైసీపీలోని పెద్దలు చేసిన ప్రకటనలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని తెలిపారు. సూపర్ సిక్స్- సూపర్ హిట్ విజయోత్సవ సభకు అశేషంగా వచ్చిన తరలి వచ్చిన మూడు పార్టీల శ్రేణులకు, ప్రజలకు, మహిళలకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.నేపాల్ దేశంలో ఆందోళనలు జరుగుతున్నాయని.. అక్కడ మన తెలుగువాళ్లు 200 మంది చిక్కుకు పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని స్వస్థలాలకు తిరిగి తీసుకురావడానికి మంత్రి లోకేశ్‌కు బాధ్యతలు అప్పగించామని చెప్పారు. ఆయన రియల్ టైమ్ గవర్నెన్స్‌లో ప్రతీ క్షణం సమీక్షిస్తూ చిక్కుకు పోయిన వారిని వెనక్కు రప్పించే ప్రయత్నంలో ఉన్నారని సీఎం చంద్రబాబు వివరించారు.యువ కిషోరాలను ఆదరిస్తామన్నారు. యువత అండగా ఉంటే కొండనైనా ఢీకొంటానని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సూపర్ సిక్స్‌లో చెప్పామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు ఏడాదిలోనే భర్తీ చేశామని.. ఒక్క రూపాయి అవినీతి లేకుండా టీచర్ల రిక్రూట్‌మెంట్లు చేపట్టామని వివరించారు. నైపుణ్య శిక్షణ ద్వారా లక్ష మంది యువతకు ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేస్తే.... మనం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని తెలిపారు. ఇదీ మన గుడ్ విల్, ఇదీ మన బ్రాండ్ అంటూ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. యువత భవితకు భరోసా ఇచ్చాం కాబట్టే..'యువగళం' సూపర్ హిట్ అయిందన్నారు.పేదవాడి ఆకలి తీర్చాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటి ద్వారా ఇప్పటి వరకు 5.60 కోట్ల భోజనాలతో ప్రజల కడుపు నింపామన్నారు. ఇంత కంటే ఆనందం ఏముందని ప్రశ్నించారు. గత ప్రభుత్వం పేదల పొట్ట కొట్టి.. అన్న క్యాంటీన్లను మూసేసిందని విమర్శించారు. ఆటో మిత్ర కింద ఆటో డ్రైవర్లకు రూ. 15 వేలు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో చెప్పాం... ఎన్ని కష్టాలున్నా చేస్తామని స్పష్టం చేశారు. ఇదీ పేదలపై కూటమి ప్రభుత్వానికి ఉన్న ప్రేమ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందన్నారు. మనకు అన్నం పెట్టేది అన్నదాత అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతన్నకు అండగా ఉండేందుకే అన్నదాత సుఖీభవ పథకం తీసుకు వచ్చామని వివరించారు. కేంద్రంతో కలిసి ఏడాదికి మూడు విడతల్లో రూ. 20 వేలు ఇస్తామన్నారు. తొలి విడతగా ఇప్పటికే రూ.7 వేలు ఇచ్చామని చెప్పారు. 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు జమ చేశామన్నారు. నీళ్లిచ్చాం.. మైక్రో న్యూట్రియంట్స్ ఇచ్చాం.. మార్కెట్ గిట్టుబాటు ధర వచ్చేలా చేశామని వివరించారు.ఏ రైతుకూ యూరియా కొరత రాకుండా తాను చూసుకుంటానన్నారు. ఎంత యూరియా కావాలో అంతే వాడండంటూ రైతులకు సూచించారు. కేంద్రాన్ని అడిగిన వెంటనే యూరియా ఇచ్చిందని చెప్పారు. ఆర్థిక కష్టాలున్నా.. అండగా నిలిచాం కాబట్టే 'అన్నదాత సుఖీభవ' సూపర్ హిట్ చేశామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం తెచ్చి మహిళల వంటింటి కష్టాలు తీర్చామని గుర్తు చేశారు. నేడు మళ్లీ దీపం-2 పథకం ద్వారా ఉచితంగా ప్రతీ ఏటా మూడు సిలిండర్లు ఇస్తున్నామన్నారు. ఇప్పటికే రూ.1,704 కోట్లు ఖర్చు చేసి.. 2.45 కోట్ల సిలిండర్లు మహిళలకు ఇచ్చామని తెలిపారు. ప్రతీ ఇంటా వెలుగులు నింపాం కాబట్టే.. దీపం పథకం సూపర్ హిట్ అయిందన్నారు.ఈ కూటమి ప్రభుత్వం.. అందరి ప్రభుత్వం.. అన్ని వర్గాల ప్రభుత్వమన్నారు. అందరి జీవితాలు మార్చే ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దసరాకు కానుక ఇస్తున్నారని.. జీఎస్టీ సంస్కరణలు తీసుకు వచ్చారని తెలిపారు. ధరలను తగ్గిస్తున్నారని చెప్పారు. పన్నులను తగ్గించడం వంటి మంచి నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీని అభినందించాలన్నారు. యూనివర్సల్ హెల్త్ స్కీం తెచ్చామని చెప్పారు. దీంతో పేదల వైద్య ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు.మెడికల్ కాలేజీలంటే తెలియని నాయకుడు వైఎస్ జగన్ అని.. అయితే తానేదో పొడి చేశానని మాట్లాడుతున్నాడంటూ వ్యంగ్యంగా అన్నారు. భూమి ఇస్తే మెడికల్ కాలేజీ అయిపోదన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు తెచ్చిన ప్రభుత్వం టీడీపీనే అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 17 కాలేజీలు ఉంటే.. ఒక్క కాలేజీ మాత్రమే పూర్తి అయిందని చెప్పారు. ఫౌండేషన్ వేయడం.. రిబ్బన్ కట్ చేయడంతో తానేదో చేశానని వైఎస్ జగన్ చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి రండి.. మెడికల్ కాలేజీలపై చర్చిద్దామంటూ వైసీపీ అధినేతతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా సూచించారు.

# దిగొస్తున్న అమెరికా..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (న్యూస్ పల్స్ భారత్ మీద 50 శాతం టారిఫ్ అమలుచేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను పరిష్కరించడానికి, వాణిజ్య ఒప్పందం కోసం తమ ప్రభుత్వం భారతదేశంతో చర్చలు కొనసాగిస్తోందని తెలిపారు. చైనాకు భారతదేశాన్ని కోల్పోయానని కామెంట్ చేసిన కొన్ని రోజులకే భారత్ తో ట్రేడ్ డీల్ కోసం చూస్తున్నట్లు ట్రంప్ ప్రకటన చేశారు. భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్ సోషల్ లో ఒక పోస్ట్ చేశారు. "చాలా మంచి స్నేహితుడు అయిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో త్వరలో మాట్లాడటానికి ఎదురు చూస్తున్నాను. ఈ చర్చలు రెండు దేశాలు కోరుకున్న ఫలితాన్ని ఇస్తాయనే నమ్మకం ఉందన్నారు. "భారతదేశం, అమెరికా దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను పరిష్కరించడానికి చర్చలు కొనసాగుతాయని ప్రకటించడానికి నేను సంతోషంగా ఉన్నాను. మన రెండు గొప్ప దేశాలకు విజయవంతమైన ముగింపు లభిస్తుంది" అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు.



ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జి జిన్ పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ లు చైనాలోని టియాంజిన్ లోని నాఅూ సమ్మిట్ లో ఇటీవల సమావేశం అయ్యారు. భారతదేశం, రష్యా దేశాలను చైనాకు కోల్పోతున్నామని ట్రంప్ ఆ సమయంలో అన్నారు. చైనాలో జరిగిన సమ్మిట్ లో ముగ్గురు నేతలు కలిసి దిగిన ఫోటోను కూడా ట్రంప్ షేర్ చేశారు.అయితే, ట్రంప్ వ్యాఖ్యలను ప్రధాని మోదీ, భారత ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. ఇదే సమయంలో జీఎస్టీ స్లాబ్స్ సైతం తగ్గిస్తున్నట్లు ప్రకటించడం అమెరికా బిగ్ షాకిచ్చినట్లు అయింది. దాంతో ట్రంప్ తన వైఖరిని మార్చుకున్నారు. ప్రధాని మోదీని "గొప్ప ప్రధాన మంత్రి" అని సంబోధించారు. తాము ఎల్లప్పుడూ స్నేహితులుగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ ట్రంప్ మనోభావాలను గౌరవిస్తున్నాం. ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. గత వారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ.. అమెరికా వస్తువులపై సున్నా శాతం సుంకాలు తగ్గించడానికి భారతదేశం ప్రతిపాదించిందని అన్నారు. అయితే, ఈ ప్రతిపాదన ఆలస్యమైందని, ఈ చర్యను చాలా సంవత్సరాల క్రితమే తీసుకోవాల్సిందన్నారు. భారతదేశ వాణిజ్య విధానాలను, రష్యాతో ఇంధన సంబంధాలను ట్రంప్ పలుమార్లు విమర్శించారు.నెలల తరబడి భారత్ మీద విషం చిమ్ముతున్న అమెరికా అధ్యక్షుడు భారత్ తో చర్చలకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. భారత్, అమెరికా ప్రతినిధులు చర్చించి వాణిజ్య ఒప్పందం చేసుకుంటారని శుభవార్త చెప్పారు. అయితే రష్యా నుంచి ముడి చమురును భారత్ కొనసాగించడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదు. అందుకే 25 శాతం అదనపు సుంకాలు భారత్ మీద విధించడం తెలిసిందే. భారత ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ ఇటీవల మాట్లాడుతూ.. ఈ సుంకాలు ఈ ఏడాది భారతదేశ జిడిపిలో 0.5 శాతం తగ్గించవచ్చని అన్నారు. యుఎస్ సెన్సెస్ బ్యూరో డేటా ప్రకారం, 2024 లో అమెరికా-భారత్ మధ్య వాణిజ్యం విలువ 129 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అదే సమయంలో వాషింగ్టన్ 45.8 బిలియన్ డాలర్ల లోటును నమోదు చేసింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధిస్తానని ఏప్రిల్ నెలలో ప్రకటించారు. మొదట టారిఫ్ ప్రకటించి తరువాత దాని మీద వెనక్కి తగ్గాడు. మూడు నెలలు విరామం ఇస్తున్నానని, అమెరికాతో ట్రేడ్ డీల్ చేసుకోవాలని పలు దేశాలకు సూచించారు. ఈ క్రమంలో ఆగస్టు 1 నుంచి భారత్ మీద పలు రంగాలపై 25 శాతం సుంకాలు విధించారు ట్రంప్. రష్యాతో ముడి చమురు కొనుగోలు ఆపని కారణంగా అదనంగా ఆగస్టు 27 నుంచి 25 శాతం టారిఫ్ విధించడంతో భారత్ మీద మొత్తం టారిఫ్ 50 శాతానికి చేరడంతో పలు రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## సీఎం చంద్రబాబుతో కర్నూలు జిల్లా సమస్యలను క్లుప్తంగా వివరించిన టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,



ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 10( శ్రీ చక్ర):- అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ -సూపర్ హిట్ బహిరంగ సభలో కర్నూలు జిల్లా సమస్యలపై,రైతుల గురించి ప్రత్యేకంగా కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డితో మాట్లాడి కర్నూలు జిల్లా సమస్యలపై అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు. కర్నూలు జిల్లాలో అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యలను, కర్నూలు జిల్లాలో ముఖ్యంగా సమస్యలు ఏమైనా ఉన్నాయా అనీ అడిగి తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డితో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కోడుమూరు సీనియర్ నాయకులు కెడిసిసి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



శ్రీశైలం సెప్టెంబర్ 10 లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## అనంతపురంలో "సూపర్ సిక్స్ సూపర్ హిట్" సభ బ్లాక్ బస్టర్

<u>ప్రజా సంక్షేమం, అభివృద్ధి కూటమి లక్ష్యం</u>

<u>సభ విజయవంతం కృషి చేసిన నేతలందరికీ అభినందనలు</u>

<u>ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు</u>

<u>డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఏలూరి</u>

అనంతపురం, .అనంతపురంలో నిర్వహిం చిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ బ్లాక్ బస్టర్ గా నిలిచిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రజా సంక్షేమం ,అభివృద్ధి ,సంపద సృష్టే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సూపర్ సెక్స్ పథకాలన్నీ సూపర్ హిట్ అయ్యాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.అక్కాచెల్లెమ్మల కోసం దీపం?2 పథకం కింద సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాలను కలిపి రైతులకు సంవత్సరానికి రూ.20,000 అందించడం ద్వారా రైతులకు అండగా నిలిచామ న్నారు. తల్లికి వందనం పథకంతో ఇంట్లో ఉన్న ప్రతి విద్యార్థికి రూ.15,000 అందిస్తున్నట్లు తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, లక్షలాది ఆడబిడ్డలకు, కార్మిక మహిళలకు ఊరట కల్పించామన్నారు.మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు,6,100 కానిస్టేబు ల్ ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.

# మొండి బకాయిదారులపై ఉదాసీనతను సహించము

**ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల బకాయిలను రాబట్టాలి**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశం**





కర్నూలు, సెప్టెంబర్ 10 (శ్రీచక్ర): నగరంలో ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలకు సంబంధించి ఉన్న మొండి బకాయిల వసూళ్ల విషయంలో ఎలాంటి ఉదాసీనతను సహించబోమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పన్ను వసూళ్లపై రెవెన్యూ,ఇంజనీరింగ్,నోడల్అధికారులు, అడ్మిన్, అమినిటీస్ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు ఆస్తి పన్ను బకాయిలు దాదాపు రూ.93 కోట్లు ఉన్నాయని, అందులో టాప్-100 బకాయిదారుల నుండి రూ.12.76 కోట్లు వసూలు చేయాల్సి ఉందని తెలిపారు. తాగునీటి కొళాయి చార్జీల బకాయిలు మొత్తం రూ.21 కోట్లు ఉండగా, టాప్-100 బకాయిదారులే రూ.7 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. నోడల్ అధికారుల నేతృత్వంలో డీఈఈ, ఏఈ, అడ్మిన్, అమినిటీస్ కార్యదర్శులు సమన్వయం తో, వారివారీ పరిధిలో టాప్-100 మొండి బకాయిదారులపై ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. నగర వ్యాప్తంగా టాప్-100 బకాయిల వసూళ్లకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గత ఆర్థిక సంవత్సరంలో తాగునీటి కొళాయి చార్జీలను 95% వసూలు చేసిన 115 అమినిటీస్ కార్యదర్శిని కమిషనర్ అభినందించారు.అదే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, వాజీద్, స్వర్ణలత, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతి పట్ల సంతాపం తెలిపిన యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి



డోన్, సెప్టెంబర్ 10 (శ్రీచక్ర): ప్యాపిలిలో నంద్యాల పార్లమెంట్ తెలుగుయువత కమిటీ నాయకులు బోరెడ్డి అభిలాష్ రెడ్డి నాన్న బోరెడ్డి రమణారెడ్డి మృతి చెందడంతో తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు పంపిణీ



– మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి లక్ష్మన్న.

మంత్రాలయం, సెప్టెంబర్ 10,(శ్రీచక్ర) : మంత్రాలయం నియోజకవర్గం, కోసిగి మండలం, కోలమెన్ పేట గ్రామ నివాసైన జనసేన పార్టీ కార్యకర్త గిరయ్య గారి ప్రహల్లాద వయసు (35) ప్రమాదంలో మృతి చెందారు. మృతుడి కుటుంబానికి, మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన్న బుధవారం జనసేన పార్టీ తరుపున రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గిరయ్య గారి ప్రహ్లోద జనసేన పార్టీలో రూ. 500 రూపాయలు కట్టి క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ఆదేశం మేరకు ప్రెసిడెంట్ టీం మంగళగిరి నుంచి కోల్ మ్యాన్ పేటకు వచ్చి మృతుడు గిరయ్య గారి ప్రహ్లోద భార్య శ్రావణి కి రూ. 5 లక్షల రూపాయల చెక్కు మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న చేతుల మీదుగా చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కోసిగి మండల అధ్యక్షులు సి వీరారెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ప్రెసిడెంట్ టీం తో పాటు ఎన్డీఏ కూటమి తరఫున టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ జ్ఞానేష్ ,కోసిగి నరసింహులు, కోసిగి అంజి, కోల్ మాన్ పేట పేట నాగరాజు, జనసేన పార్టీ కార్యకర్తలుపాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సక్రమంగా పంపిణీ చేయాలి

**దేవనకొండ మండలకేంద్రంలో మన గ్రోమోర్ యూరియా ఔట్లెట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**









కర్నూలు, సెప్టెంబర్ 10 (శ్రీచక్ర): రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సక్రమంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం దేవనకొండ మండలకేంద్రంలో మన గ్రోమోర్ యూరియా ఔట్లెట్ ను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన గ్రోమోర్ యూరియా ఔట్లెట్ లో యూరియా సరఫరా, స్టాక్ లభ్యత, పంపిణీ విధానాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. రిజిస్టర్ లను పరిశీలిస్తూ, ఈ నెలలో ఎన్ని బస్తాల యూరియా సరఫరా చేశారని వివరాలను కలెక్టర్ షాప్ యజమానిని అడిగి తెలుసుకున్నారు..ఎలాంటి పొరపాట్లు జరగకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఖరీఫ్, రబీ సీజన్ లకు ఒకేసారి కాకుండా ఖరీఫ్ కు సంబంధించి యూరియా ఇప్పుడు తీసుకోవాలని, రబీ సీజన్ కు యూరియా మరలా వస్తుందని రైతులలో అవగాహన కల్పించాలని కలెక్టర్ మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు..×రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలిరోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు.. ఆరోగ్య శ్రీ కింద ఎన్ని ఓపి కేసులు రిజిస్టర్ అయ్యాయని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆరా తీశారు? ప్రస్తుతం వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ఎక్కువైనందున, రోగులకు సరైన వైద్యం అందించాలని, ఇందుకు సంబంధించి రిజిస్టర్ లు మెయింటైన్ చేయాలన్నారు.. డ్రగ్ స్టోర్ ను కలెక్టర్ పరిశీలిస్తూ, రోగులకు మెడిసిన్ ఇచ్చే సమయంలో ఎక్స్పైర్ తేది చూసి ఇవ్వాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.. క్యాజువాలిటీ లో వైరల్ ఫీవర్ తో అడ్మిట్ అయిన 7వ తరగతి విద్యార్థికి అందిస్తున్న వైద్య సేవల గురించి కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆరా తీశారు?? వైద్యులు ఏ విధంగా వైద్యం అందిస్తున్నారని కలెక్టర్ బాలుని తండ్రిని అడిగి తెలుసుకున్నారు.. 150 వరకు ఓపీ ఉందని, ల్యాబ్ టెక్నీషియన్ ఎందుకు లేరని కలెక్టర్ డిఎంహెచ్ఓ ను ఫోన్ ద్వారా ఆరా తీశారు.. ఈ అంశం పై వివరణ ఇవ్వాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.. డెలివరీ వార్డు ను కలెక్టర్ పరిశీలిస్తూ వైద్య సేవలు ఎలా అందిస్తున్నారు? కిట్లు అందచేశారా? డబ్బులు బ్యాంక్ ఖాతాలో జమ అయ్యాయా?? అని కలెక్టర్ తల్లులను అడిగి తెలుసుకున్నారు. ×అంగన్వాడీ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ చాలా శుభ్రంగా మెయింటైన్ చేస్తున్నారని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు... ఇదే విధంగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు...కలెక్టర్ అంగన్వాడీ ని విజిట్ చేసిన సమయంలో పిల్లలు నిద్రపోతూ ఉండడంతో సిబ్బందితో మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రంలో మొత్తం ఎంతమంది పిల్లలు ఉన్నారు? ఈరోజు ఎంతమంది వచ్చారు?వారికి మెనూ ప్రకారమే భోజనం పెడుతున్నారా అని కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలు ఎవరైనా ఉన్నారా అని కలెక్టర్ అంగన్వాడీ సిబ్బందిని ఆరా తీశారు? అలాంటి పిల్లలు లేరని సిబ్బంది తెలిపారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో పంచాయతీ సెక్రటరీ మీద తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..అంగన్వాడీ కేంద్రం సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ ను పరిశీలిస్తూ, ట్యాంక్ లు తరచూ శుభ్రం చేయాలని, క్లోరినేషన్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.×పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలిపదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు... క్రమశిక్షణతో చదువుకోవడం, పాఠశాలలో ఉపాధ్యాయుల సూచనలు పాటించడం ద్వారా విజయాన్ని సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు ప్రతి ఒకరు కష్టపడి చదవాలని కలెక్టర్ తెలిపారు.. విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.. మెనూ ప్రకారం రుచి, శుచి తో కూడిన మధ్యాహ్న భోజనం వడ్డించాలని సూచించారు..పాఠశాల గదులలో పెయింటింగ్ కి సంబంధించిన ఎస్టిమేట్ లను సిద్ధం చేసి పంపించాలని కలెక్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఆదేశించారు...×ఈదుల దేవరబండ గ్రామంలో ఉల్లి రైతులతో మాట్లాడిన కలెక్టర్దేవనకొండ మండలం ఈదుల దేవరబండ గ్రామంలో ఉల్లి రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఉల్లి పంట సాగు, అమ్మకాల గురించి రైతులతో ఆరా తీశారు..ఉల్లి నాణ్యతను పరిశీలించారు..ఉల్లికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1200 లు మద్దతు ధర అందిస్తోందని, రైతులు ఉల్లిని ఆరబెట్టి, గ్రేడింగ్ చేసుకొని మార్కెట్ యార్డుకు తీసుకు రావాలని కలెక్టర్ రైతులకు తెలియజేశారు. నాణ్యత బాగుంటే రూ. 12 ల కంటే ఎక్కువ ధర రావొచ్చని, పచ్చిగా ఉన్న , గ్రేడింగ్ చేయని ఉల్లి దూర ప్రాంతాలకు వెళ్లే లోపు చెడిపోతుందని తెలిపారు. గత సంవత్సరం దాదాపు దేశమంతా మన ఉల్లి అమ్మకం చేసామని, ప్రస్తుతం మహారాష్ట్ర మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్ లలో ఉల్లి పంట బాగా పండటం వలన మన ఉల్లికి మంచి రేటు రావడం లేదని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం 12 రూపాయలు కేజీ చొప్పున కొంటూ ఉన్నదని తెలిపారు. కావున రైతులు బాగా ఆరబెట్టినవి , గ్రేడింగ్ చేసిన ఉల్లిని మార్కెట్ యార్డ్ కు తీసుకొని రావలసిందిగా కోరారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, తహసీల్దార్ రామాంజనేయులు, దేవనకొండ మండలం వ్యవసాయ అధికారి ఉషా రాణి, తదితరులు పాల్గొన్నారు..

# కర్నూలులోని ఓర్వకల్లు రాక్ గార్డెన్ ను ఆకస్మికంగా సందర్శించిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్





కర్నూలు, సెప్టెంబర్ 10 (శ్రీచక్ర): అనంతపురం నుండి కర్నూలు చేరుకున్న మంత్రి దుర్గేష్ అనంతరం అక్కడి నుండి విజయవాడ వచ్చే ఫ్లైట్ కోసం సమయం ఉండటంతో ఓర్వకల్లు రాక్ గార్డెన్ ను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. మంగళవారం ఓర్వకల్లులో సహజ సిద్ధంగా ఏర్పడ్డ ప్రఖ్యాత రాక్ గార్డెన్ అద్భుత ప్రకృతి సౌందర్యానికి ఆలవాలంగా నిలుస్తోందని వెల్లడించారు. సహస సిద్ధమైన కొండల మధ్య ఉన్న రాతివనం, చెరువు, లక్షల ఏళ్ల క్రితం ఏర్పడ్డ వివిధ ఆకృతులతో కూడిన రాళ్లు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయన్న మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఓర్వకల్లులో హరిత రిసార్ట్స్ అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించిన మంత్రి పేర్కొన్నారు. స్థానికంగా బాహుబలి, డాకు మహారాజ్ తదితర సినిమా షూటింగ్ లు జరిగాయని, రాబోయే రోజుల్లో రాక్ గార్డెన్ లో మరిన్ని షూటింగ్ లు జరుగుతాయని పేర్కొన్న మంత్రి దుర్గేష్ తెలిపారు. ఏపీలో ప్రధానంగా కర్నూలు పరిసర ప్రాంతాల్లో ముఖ్యమైన పర్యాటక ప్రదేశాల్లో రాక్ గార్డెన్ ఒకటని పేర్కొన్నారు. ప్రపంచ పర్యాటకులు ఓర్వకల్లు రాక్ గార్డెన్ సందర్శించేలా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. శ్రీశైలం, అహోబిలం, బెలూం గుహలు, యాగంటి తదితర ప్రదేశాలకు కలుపుతూ టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. సహజ సిద్ధ నిర్మాణాలు, కట్టడాలు రాష్ట్ర గొప్పతనాన్ని చాటి చెబుతున్నాయన్న మంత్రి తెలిపారు. ఓర్వకల్ ఎయిర్ పోర్టుతో స్థానిక పర్యాటక ప్రదేశాలకు అనుసంధానం పెరిగిందన్న మంత్రి అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు చొరవతో, కేంద్ర సహకారంతో ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకానుందని తద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న మంత్రి పేర్కొన్నారు.

# సిఐటియు విస్తరణకు ప్రతి ఒక్కకార్యకర్త కృషి చేయాలి,

**సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ వెల్లడి,**

ఎమ్మిగనూరు,సెప్టెంబర్,10(శ్రీ చక్ర):-సిఐటియు విస్తరణకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు నాలుగో మహాసభ రెండవ రోజు ఘనంగా జరిగిందని సిఐటియు నాయకులు తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి.గోవిందు, బి.రాముడు మాట్లాడుతూ కార్మికుల సమస్యల సాధనకై సమరశీల ఉద్యమాలకు కార్మికులు సన్నద్ధం కావాలని అలాగే శ్రమ దోపిడీ చేయిస్తున్న పాలకవర్గాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయాలని కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని కనీస వేతనం 26000 వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కార్మికులందరికీ 62 సంవత్సరాల సర్వీసును జీవోను విడుదల చేయాలని హమాలీ ఆటో భవన కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని కాయలపడ్డ పరిశ్రమలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తదితర తీర్మానాలను మహాసభఏకగ్రీవంగాఆమోదించడం జరిగినది. సిఐటియు మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు పి.గోవిందు, ఉపాధ్యక్షులుగా బి.గోవర్ధన్,జే.నాగరాజు, ఏ.సురేష్, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శిగా బి.రాముడు సహాయ కార్యదర్శులుగా కే.శైలజ,బి.శివలక్ష్మి,ఎన్. నాగలక్ష్మి, రమేష్, కే.ఇస్మాయిల్ కోశాధికారిగా కే.కాజా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే మండల కమిటీ సభ్యులుగా 18 మందిని సిఐటియు సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది.




# ప్రజల భద్రత, రక్షణే ధ్యేయంగా విజిబుల్ పోలీసింగ్

**ముమ్మరంగా వాహనాల తనిఖీలు**





కర్నూలు, సెప్టెంబర్ 10 (శ్రీచక్ర): జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కర్నూలు పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రంలో భాగంగా బుధవారం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహన చోదకులు ట్రిపుల్ రైడింగ్, వాహనానికి సరైన నెంబర్ ప్లేట్లు లేనివారిని, వాహన సంబంధిత రికార్డులు లేనివారిని, హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులను, సెల్ ఫోన్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి, రోడ్డు భద్రతా, మోటార్ వాహనాల చట్టం నియమ నిబంధనలు గురించి అవగాహన చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తల సూచనలు చేశారు.అదేవిధంగా గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. గొడవలకు దూరంగా ఉండాలని , సైబర్ మోసాలు, మహిళలపై నేరాలు, బాల్యవివాహాలు, సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత పై అవగాహన చేశారు.గంజాయి , మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాల గురించి ప్రజలకు వివరించారు.అదేవిధంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు సూచించారు.

## స్వామిత్వ కార్యక్రమంపై అవగాహన



కోట సెప్టెంబర్ 10 (శ్రీ చక్ర) : కోట మండల పరిషత్ కార్యాలయం నందు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వాణి ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సర్వేయర్లతో స్వామిత్వ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా తప్పకుండా గ్రామంలో గ్రామ కంఠము,ఎక్స్టెండెడ్, గ్రామకంఠలలో తప్పకుండ ప్రజలందరికీ అవగాహన కల్పించి వారి ఇంటి నిర్మాణం కొలతలు తీసుకుని వారికి యాజమాన్య హక్కు పత్రం ఇచ్చే విధంగా ప్రజలందరికీ తెలియజేయాలని హక్కు పత్రం ద్వారా వారికి లభించే ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగాఈకార్యక్రమాన్నిత్వరగాపూర్తి చేయాలని సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దిలీప్ కుమార్,డిప్యూటీ ఎంపీడీవో వేణు, మండల సర్వేయర్ గోపి రెడ్డి లు పాల్గొన్నారు.

## తిప్పరాజుపాలెంలో తాటికిల్లు దగ్ధం పలువురు దాతలు సహాయం





కాజులూరు, సెప్టెంబర్ 10( శ్రీచక్ర)తిప్పరాజుపాలెం శివారు దూడలగరువు ఎస్సీ కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఒక పూరి గుడిసె దగ్ధం కావడంతో ఆకుటుంబం కట్టుబట్టలతో మిగిలి నిరాశ్రయు లైయ్యారు. కాజులూరు మండలం తిప్పరాజుపాలెం దూడలు గురువు ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న గుదే బాలకృష్ణకు చెందిన తాటాకు ఇల్లు రాత్రి ఒంటిగంట ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా కుటుంబం నిరాశ్రయులయ్యారు. విషరయం తెలిసిన గ్రామ సర్పంచ్ రయాళ్ళ మాణిక్యాంబ అంజిబాబు, స్థానిక వీఆర్వో పంచాయతీ కార్యదర్శి , సంఘటనాస్థలానికి చేరుకుని పరిస్థిని గమనించారు. దీంతో సర్పంచ్ మాణిక్యాంబ అంజిబాబు వెంటనే స్పందించి నిరాశ్రయులైన ఆనా కుటుంబానికి తక్షణ సహాయంగా అలాగే ప్రభుత్వాన్ని నుంచి వచ్చిన ఏ రైసు కొంతసహాయం అయినా సరే చేస్తామని చెప్పి తక్షణసాయంగా రైసు కొంత అమౌంట్ అందజేసి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి తాము అండగా ఉంటామని అధైర్య పడవద్దు అని అంజిబాబు భరోసా ఇచ్చారు. బాలకృష్ణకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు .కాగా బాలకృష్ణ భార్య మస్కట్ నుంచి ఇటీవల తిరిగి రాగా అక్కడ నుంచి తెచ్చిన సొమ్ములుతో పలువస్తువు కొనుక్కుని జీవిస్తున్న తరుణంలో ఈ ప్రమాదం కారణంగా అగ్నికిఅహూతై సర్వం కోలుపోవడం జరిగిందని బాదిత కుటుంబ ఆవేదన వ్యక్తం చేస్తుంది.పలువురు దాతలు సహాయం.దూడల గురువులలో జరిగిన అగ్నిప్రమాదాన్ని స్థానిక సర్పంచ్ యాళ్ళ మాణిక్యంఅంజిబాబు బాధిత కుటుంబానికి జరిగిన విషయం సోషల్ మీడియాలో తెలియజేశారు.దీంతో విషయం తెలిసిన పలువురు దాతలు ఆ కుటుంబానికి తమవంతు సహాయసహకారాలు అందించారు. బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు, జనసేన పార్టీ యువ నాయనేత దేగల నాగేంద్ర ఆ కుటుంబానికి 5000రూ పాయలు, కాజులూరు గ్రామానికి చెందిన టిడిపి నేత సలాది నానాజీ వంతుగా 2 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులు అందజ ేశారు. వీటిని బాధిత కుటుంబానికి సర్పంచ్ ఆణిక్యంగా అంజిబాబు చేతులమీదుగా అందజేశారు. ఈసంర్భంగా ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చిన స్థానిక గ్రామ సర్పంచ్ యాళ్ళ మాణిక్యం ఆంజిబాబు ఈ సందర్భంగా దాతలనూ అభినందించారు.

## వృద్ధుల ఆశ్రమంలో ఉచిత అన్నదానం చేసిన శాఫ్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

పోలవరం సెప్టెంబర్ 10 ( శ్రీ చక్ర) ఏలూరు జిల్లా పోలవరం మండలంలోని బుధవారం రాష్ట్ర మాజీ మంత్రివర్యులు వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా పోలవరం గోదావరి వృద్ధాశ్రమంలో శ్రీమతి కే. జగదీశ్వరి వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విజయ నాయక్. బొరగం బుజ్జి దొర .కొవ్వాసు శ్రీనివాస్ .కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వయం సహాయక సంఘాల మహిళలకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి:జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం సెప్టెంబర్ 10 శ్రీచక్ర.కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు గుర్రపు డెక్క నుండి వర్మి కంపోస్ట్ తయారీ, ఎస్ జి హెచ్ సి మహిళల ఉపాధి అంశంపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గుర్రపు డెక్క నుండి వర్మి కంపోస్ట్ రూపొందించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రతి మండలంలో మూడు యూనిట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్మీ కంపోస్ట్ సాగు పొలాలకు, ఉద్యానవన క్షేత్రాలకు ఎంతో మేలు చేకూరుస్తుందన్నారు. వర్మీ కంపోస్ట్ తయారీ వలన యూరియా వినియోగం కూడా తగ్గుతుందన్నారు. భీమవరం మండలం గొల్లవాని తిప్ప, పాలకోడేరు మండలం గొల్లలకోడేరు, ఆకువీడు మండలం సిద్దాపురం గ్రామాలలో గుర్రపు డెక్క ద్వారా కంపోస్ట్ ఎరువు తయారీ కేంద్రాలను ప్రారంభించి వినియోగంలోనికి తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో ఆకువీడు మండలం దుంపగడప, పాలకోడేరు మండలం పాలకోడేరు, కాళ్ల మండలం ఏలూరుపాడులో యూనిట్ల ప్రారంభానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎస్ హెచ్ జి లకు ఉపాధి అవకాశం ఏర్పాటుకు ఇది ఒక చక్కని అవకాశం అన్నారు. ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖల కన్వర్జెన్సీతో డిఆర్డిఏ సమన్వయం చేసుకుంటూ పెద్ద ఎత్తున గుర్రపు డెక్క వర్మీ కంపోస్ట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ డా.కెసిహెచ్ అప్పారావు, డీపీఎమ్ లు కె.కుసుమ కుమారి, ఏపీఎం లు టి.మురళీకృష్ణ, , ఏపీఎంలు పాల్గొన్నారు.

## రసాయనరహిత వ్యవసాయ సాగుపై రైతులు దృష్టి సారించండి.ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం ద్వారా రైతులను ప్రోత్సహించండి...జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం సెప్టెంబర్ 10 శ్రీ చక్ర.జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకంలో భాగంగా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశు వైద్య శాఖ, డిఆర్డిఏ శాఖలతో జిల్లా స్థాయి కాన్సెర్వెన్సీ సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రసాయనక ఎరువులు, పురుగుమందుల వినియోగించకుండా, జీవసంబంధమైన పదార్థాలను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికే 75 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు నడుస్తోందన్నారు. నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ క్రింద కొత్తగా 140 గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ సాగుకు సంబంధిత శాఖల సమన్వయంతో ఒక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయ సాగుపై అవగాహన పెంచేందుకు గ్రామస్థాయిలో విస్తృతంగా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాలపై ఎస్ హెచ్ జి మహిళలకు శిక్షణ ఇచ్చి ఒక్కొక్క మహిళను ఒక్కొక్క గ్రామానికి కేటాయించి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగు ద్వారా పండించిన ఉత్పత్తులను ప్రతిరోజు గుర్తించిన ప్రాంతాలలో అమ్మకాలు జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. నాచురల్ ఫార్ మింగ్ ఉత్పత్తులకు రైతులకు అదనపు ధరతో గిట్టుబాటు అయ్యేలా చూడాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయం అమలు అవుతున్న విధానం, ఇప్పటివరకు అమలులో ఉన్న గ్రామాలు, అలాగే తాజాగా గుర్తించిన 140 కొత్త క్లస్టర్ల వివరాలను సమగ్రంగా వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం కింద సాగు చేస్తున్న నవధాన్యాల ప్రోత్సాహం, కాషాయాలు , ద్రావణాలు, బయో కల్చర్, కోడిగుడ్డు-నిమ్మరసం వినియోగం కిచెన్ గార్డెన్ల స్థాపన, ఇప్పటి వరకు నిర్వహించిన డ్రోన్ స్ప్రేయింగ్ కార్యక్రమం గురించి పి.పి.టి ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వై.నూకరాజు, జిల్లావ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ పి.డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, సెర్ప్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బధిరులు బాగా చదువుకుని జీవితంలో స్థిరపడేందుకు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలి:జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి








భీమవరం సెప్టెంబర్ 10 శ్రీచక్ర. భీమవరం డిఎన్ఆర్ కళాశాల ప్రాంగణంలోని శ్రీ రామకృష్ణ సభ భవన్ నందు శ్రీ వెంకటేశ్వర బధిర పాఠశాల 35వ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర బధిర పాఠశాలను 1985 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల గవర్నర్ డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ ప్రారంభించడం జరిగిందన్నారు. 150 మంది వరకు విద్యార్థులు చదువుకునేవారని, నేడు 75 మంది మాత్రమే చదువుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో బధిర వైకల్యం కలిగిన వారిని గుర్తించి ఈ పాఠశాలలో చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. దివ్యాంగులకు సహజ సిద్ధంగానే తెలివితేటలు అధికంగా ఉంటాయన్నారు. చదువు చాలా అవసరమని, చదువుకోకపోవడమే ఒక నిజమైన వైకల్యం అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. నాకు ఏదో లోపం ఉంది అనుకోకుండా ఆత్మస్థైర్యంతో బాగా ఉన్నత చదువులు చదువుకుని మంచి ఉద్యోగాలతో జీవితంలో స్థిరపడాలన్నారు. తొలుత బధిర విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ ముగ్ధులై విద్యార్థులను అభినందించారు. చాలా చక్కగా అభినయంతో కూడిన నృత్య ప్రదర్శన చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బధిర పాఠశాల మాజీ సభ్యులు పేరిచర్ల లక్ష్మణవర్మ, డిఎన్ఆర్ కళాశాల అధ్యక్షులు జి.వి నరసింహారాజు, కరస్పాండెంట్ జి.సత్యనారాయణ రాజు, గన్నాబత్తుల తులసమ్మ పెదతాత ట్రస్ట్ అధ్యక్షులు గన్నాబత్తుల శ్రీనివాస్, బధిరుల సంఘం జిల్లా చైర్మన్ చెరుకువాడ



రంగసాయి, శ్రీ వెంకటేశ్వర బధిర పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.తిరుపతిరావు, రాష్ట్ర చెవిటి సంఘం అధ్యక్షుడు ఏ.లక్ష్మీనారాయణ, ట్రాన్స్ లేటర్ కే రాజు కె.రాజు, ఆహ్వాన కమిటీ వైస్ చైర్మన్ జి.శ్రీనివాసరాజు, ప్రెసిడెంట్ ఎస్.శ్రీనివాస్ వర్మ, అసోసియేట్ ప్రెసిడెంట్ జి. గంగాధరన్, జనరల్ సెక్రటరీ సిహెచ్.తాతారావు, పూర్వపు ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, పూర్వపు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ..............

## రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలి

### అఖిల పక్ష పార్టీలు ఆద్వర్యంలో భారీ ప్రదర్శన

రామచంద్రపురం,సెప్టెంబర్10( శ్రీచక్ర)అఖిలపక్షజేఏసీఆధ్వర్యంలో రాజగోపాల్ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు అఖండ ప్రజా సమీకరణతో భారీ ప్రదర్శన జరిగింది. “అమలాపురం వద్దు ? కాకినాడ ముద్దు” కలిపే వరకు పోరాటం ఆగదు అంటూ నినాదాలతో ఆపరిసరాలు మార్మోగాయి. జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బత్తుల సిద్ధూ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవిల్లి గోపాల రావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ , రామచంద్రపురం టిడిపి సీనియర్ నాయకులు ఎన్. బలరాం, జనసేన పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, రామచంద్రపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కోట శ్రీనివాస్, సిపిఐ నాయకులు పి.రాము, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు తదితరులు ఈసంధర్భంగా మాట్లాడుతూ అమలాపురం కేంద్రాని చేరుకోవిలంటే రామచంద్రపురం నుంచి 60 కి.మీ. దూరంలోఉండటంతో ప్రజలు పరిపాలనా సేవలు, జిల్లా కేంద్రానికి వెళ్ళడం కోసం నిత్యం అవస్థలు పడుతున్నారని, గోదావరి నది కారణంగా తుఫానులు, వరదల సమయంలో రవాణా పూర్తిగా ఆగిపోతుందని తెలిపారు. కాకినాడ కేంద్రం కేవలం25 కి.మీ. దూరంలో ఉండి విద్య, వైద్యం, పరిశ్రమలు, ఉద్యోగాలుఅన్నీఅందుబాటులోఉన్నందునరామచంద్రపురంప్రజల జీవనాధారాలు సహజంగానే కాకినాడతో ముడిపడి ఉన్నాయని స్పష్టం చేశారు.2022? 23లో కాజులూరు మండలాన్ని కాకినాడ జిల్లాలో పోరాట ఫలితంగా




కలిపారని,గతప్రభుత్వంరామచంద్రపురం,గంగవరంమండలాలను కోనసీమలో చేర్చడం ఘోర పరిపాలనా తప్పిదమని ఖండించారు. ఇప్పటికే మున్సిపాలిటీ, మండల పరిషత్‌లు, సర్పంచులు ఏకగ్రీవంగా కాకినాడలో విలీనం చేయాలని తీర్మానాలు చేసి కలెక్టర్లకు సమర్పించారని గుర్తు చేశారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థలఎన్నికలకుముందేప్రజలడిమాండ్‌ను నెరవేర్చాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే ఎన్నికల్లో కూటమిప్రభుత్వం ప్రజలతీర్పు రూపంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారుముందుగారాజుగోపాల్ సెంటర్ నందుగల కోట దగ్గర నుంచి ఆర్డీవో ఆఫీస్ కార్యాలయం వరకు సెయింట్ అన్ గ్లోరియా విద్యాసంస్థలు, వికాస్ విద్యా సంస్థలు, మోడరన్ విద్యాసంస్థలు, నారాయణ విద్యాసంస్థలు, శ్రీ చైతన్య విద్యా సంస్థలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, సిద్ధార్థ ఐ.టి.ఐ కాలేజీ, రవిచంద్ర పారామెడికల్ కాలేజీ, శ్రీ రామ ఆదిత్య నర్సింగ్ కాలేజీ, తదితర విద్యాసంస్థలు నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చారు. కార్మికులు, వర్తక వాణిజ్య సంస్థలు, ఆటో యూనియన్లు, ఆర్టీసీ యూనియన్లు, ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్, పట్టణకాపు సంఘం, వామపక్ష పారీ ట లు నాయకులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయం ఏ.వో కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐనాయకురాలుశారద, కౌన్సిలర్లు అంకం శ్రీను, పి. మధు, రైతు కూలీ సంఘం నాయకులు వెంటపల్లి భీమ శంకరం, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బుంగ రాజు, పీ.వై.ఎల్ నాయకులు వానపల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలాపురం పార్లమెంటరీ బీసీ సంఘం కన్వీనర్ కె. రాంపండు,బిజెపి నాయకులు కె.హరిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు చందమామ వాసు, శిరిగినీడి దుర్గాప్రసాద్, జమతే ఇస్లాం ట శివ, ఆల్ ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థ దుర్గాప్రసాద్, మైనార్టీ నాయకులు జుల్ఫి, షేక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వరుని సన్నిధిలో కోనసీమ జిల్లా కలెక్టర్ దంపతులు. ఆలయ మర్యాదలతో స్వాగతం సత్కారాలు




రామచంద్రపురం, సెప్టెంబర్ 10 (శ్రీచక్ర)దక్షిణ కాశీగా విరాజల్లుతున్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈమేరకు బుధవారం వీరికి ఆలయ సహ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారిని అల్లు వెంకట దుర్గ భవాని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు. వీరి వెంట సత్యం ఫౌండేషన్ అధినేత, మంత్రి సుభాష్ తండ్రి సత్యం , రామచంద్రపురం డివిజన్ ఆర్డిఓ దేవరకొండ.అఖిల ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు , పెంకే సాంబశివరావు తదితరులు ఉన్నారు.

## 17 మెడికల్ కాలేజీల ఫోటోలతో టీడీపీ ప్రచారం

అనంతపురం సెప్టెంబర్ 10,ఏపీలో జగన్ కట్టించారని చెబుతున్న మెడికల్ కాలేజీల వీడియోలను టీడీపీ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. చాలా కాలేజీలు పునాదుల దశలు దాటలేదు.ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల అంశం వివాదాస్పదమవుతోంది. ఇటీవల జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశంలో పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంపై వైసీపీ నేతలు వరుసగా విమర్శలు చేశారు. జగన్ కూడా.. తాము సృష్టించిన సంపదను అమ్మేస్తున్నారని ఆరోపించారు. మెడికల్ కాలేజీల్లో సీట్లు సామాన్యులకు లభించబోవన్నారు. తాము పదిహేడు వరకూ కాలేజీలను కట్టించామని వైసీపీ నేతలు ప్రకటించారు. ఈ ఆరోపణలపై టీడీపీ మండిపడింది. జగన్మోహన్ రెడ్డి కట్టిన మెజికల్ కాలేజీలు ఇవేనంటూ పలు వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. బిల్డింగులు ఎక్కడ అయ్యా అని అడిగితే, ఫేక్ సాక్షిలో ఎఈచీ గ్రాఫిక్స్ చూపిస్తారు.. ప్రజలని వెర్రి వాళ్ళని చేస్తారు. జగన్ మాయా ప్రపంచంలో కట్టిన 17 మెడికల్ కాలేజీల కథల్లో, ఈ "బాపట్ల మెడికల్ కాలేజీ" మరో మాయ.. జగన్ చేసే ఫేక్ రాజకీయం ఇదిగో ఇలాగే ఉంటుందిని వీడియోను పోస్టు చేశారు. అమలాపురం మెడికల్ కాలేజీ కూడా పునాదులను దాటలేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెనుకొండలో మెడికల్ కాలేజీ పునాదులు కూడా దాటలేదు. ఆదోని మెడికల్ కాలేజీ పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంది. అక్కడ బోర్డు కూడా పాడుబడిపోయింది.

# ఉల్లి రైతులకు ఊరట...

కర్నూలు, సెప్టెంబర్ 10,ఉల్లి ధరలు.. రైతులను కన్నీరు పెట్టిస్తోంది. ఏపీలో ఉల్లి ధర పాతాళానికి పడిపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరా సాకుకోసం లక్ష రూపాయలకుపైగా ఖర్చు పెట్టినా.. అందులో 20 శాతం కూడా తిరిగి రాలేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కిలో ఉల్లి 6 రూపాయలు, ఇంకొన్ని చోట్ల 2 రూపాయలే పలకటంతో .. కనీసం కూలీల ఖర్చులూ రావడం లేదంటూ రైతులు వాపోతున్నారు..మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్న ఉల్లి రైతులను ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా క్వింటాల్ ఉల్లిని రూ.1200 చొప్పున కొనుగోలు చేయించాలని నిర్ణయించింది. ఒక వేళ వ్యాపారులు ఆ మొత్తం చెల్లించకపోతే, మిగతా మొత్తాన్ని రైతులకు ప్రభుత్వమే చెల్లించనుంది. ఇందుకోసం ధరల స్థిరీకరణ నిధి నుంచి రూ.10 కోట్లు మార్క్ ఫెడ్‌కు విడుదల చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఉల్లి రైతులకు ఊరట కలిగించేలా ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఉల్లికి సరైన ధర లేక.. రైతన్నలు తీవ్ర నష్టాలు చవిచూశారు. ఉల్లిని కొనడానికి వ్యాపారులు ముందుకు రాకపోవటంతో మార్కెట్లోనే వదిలేసిన రైతులు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉల్లి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా ఉల్లి రైతులకు ఉపశమనం కల్పించేలా సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. క్వింటా ఉల్లికి రూ.1200 చొప్పన మద్దతు ధర చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇందుకోసం అడ్వాన్సుగా రూ.10 కోట్ల నిధులు కూడా ఏపీ ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ధరల స్థిరీకరణ నిధి నుంచి రూ.10 కోట్లు మార్క్ ఫెడ్‌కు అడ్వాన్సుగా విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అలాగే కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లి పంటను కొనుగోలు చేసేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్‌ను అధ్యక్షుడిగా నియమించింది.రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి క్వింటా రూ.1200 మద్దతు ధరతో కొనుగోలు చేయించనున్నారు. ఒకవేళ వ్యాపారులు అంతకంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తే.., ఆ మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుంది.



వ్యాపారులు, మార్క్‌ఫెడ్ కలిసి కొనుగోలు చేసేలా శనివారం నుంచి కర్నూలు మార్కెట్ యార్డులో ప్రయోగాత్మకంగా ఈ విధానం అమలు చేస్తున్నారు. అయితే ఇక్కడ కూడా సమస్యలు ఎదురవుతున్నాయి. కొత్త విధానంలో తొలుత రైతుల నుంచి ఉల్లిని వ్యాపారులు ఓ ధరను కొంటారు. అయితే ఆ ధర మార్క్ ఫెడ్ నిర్ణయించిన ధర కంటే తక్కువగా ఉంటే.. ఆ మొత్తాన్ని రైతులకు మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం చెల్లిస్తుంది. అయితే వ్యాపారులు ఎప్పుడు పంటను కొంటారనేదీ క్లారిటీ లేకపోవటంతో మార్కెట్ యార్డులో రైతులు ఎదురు చూడాల్సి వస్తోంది.ఒకవేళ కొనుగోలు చేసినప్పటికీ.. ఆ సరుకు మార్కెట్ దాటించేవరకూ రైతులే బాధ్యత తీసుకోవాలని వ్యాపారులు చెప్తున్నారు. దీంతో పంటను అమ్ముకున్న తర్వాత కూడా ఉల్లి రైతులకు మార్కెట్ యార్డులో పడిగాపులు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో సకాలంలో ఉల్లిని కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.వేగంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు ఉల్లి రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామంటున్న ప్రభుత్వం.. ఉల్లి రైతుల కోసం కోల్డ్ స్టోరేజీలు అందుబాటులో ఉంచుతామని చెప్తోంది. అలాగే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లకు తరలించాలని ఆలోచనలు చేస్తోంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈవీఎంలు

విజయవాడ, సెప్టెంబర్ 10, ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఈవీఎంలతో నిర్వహించాలన్న ఆలోచనలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సహాని ఉన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెడతామని ఆమె తెలిపారు. ప్రబుత్వం అంగీకరిస్తే ఈవీఎంల కొనుగోలు సహా ఇతర లాంఛనాలు పూర్తి చేసే అవకాశం ఉంది. ఇప్పటికే మహారాష్ట్ర, బీహార్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈవీఎంలతోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయని.. ఎస్ఈసీ నివేదిక సిద్ధం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. మన దేశంలో స్థానిక సంస్థలు (పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషీన్లు 2000ల నుంచి విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. మధ్యప్రదేశ్, బీహార్, మహారాష్ట్రలోని ఇటీవలి ఎన్నికల్లో కూడా ఈవీఎంలు ఉపయోగించారు. 2024 డిసెంబర్‌లో మధ్యప్రదేశ్‌లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈవీఎంలు ,వోటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రెయిల్ ఉపయోగించింది. మొత్తం 23,000కి పైగా గ్రామ పంచాయతీల్లో ఈవీఎంలతో ఎన్నికలు జరిగాయి. 2021 సెప్టెంబర్-డిసెంబర్‌లో బీహార్‌లో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. మొత్తం 8,000కి పైగా గ్రామ పంచాయతీలు, 534 పంచాయత్ సమితులు, 39 జిల్లా పరిషత్‌లకు ఈవీఎంలు ఉపయోగించారు. 2022 డిసెంబర్‌లో ముంబై, పూణే, నాగ్‌పూర్ వంటి 27 మున్సిపల్ కార్పొరేషన్లు, 26 జిల్లా పరిషత్‌లు, 118 పంచాయత్ సమితులకు ఎన్నికలు జరిగాయి. అన్ని చోట్లా ఈవీఎంలు వాడారు. అన్ని చోట్ల ఎన్నికలు శాంతియుతంగా జరిగాయి. ఈవీఎంలు సమర్థవంతంగా పనిచేశాయి. వోటింగ్ ప్రక్రియ సజావుగా జరిగి ఓటింగ్ పెరిగిందని అధికారులు తెలిపారు. అయితే అన్ని రాష్ట్రాల్లో ఓడిపోయిన పార్టీలు ఈవీఎంలపై ఆరోపణలు చేశాయి. "ఈవీఎంలలో మానిప్యులేషన్" జరిగిందని ఫలితాలు "రిగ్గింగ్డ్" చేశారని ఆరోపించాయి. ఎన్నికల తర్వాత కొన్ని కేసులు కోర్టుల్లో వేసారు, కానీ ూఇఅ "ఎలాంటి మానిప్యులేషన్ లేదు" అని తేల్చింది. మూడు రాష్ట్రాల్లో కొన్ని పార్టీలు "ఈవీఎంలలో ఫ్రాడ్" ఆరోపించి, "పేపర్ బాలట్లు" డిమాండ్ చేశాయి. ఎన్నికల తర్వాత కొన్ని ప్రాంతాల్లో రీ-పోలింగ్ జరిగింది. సుప్రీం కోర్టు కూడా ఇఅఎకి ఈవీఎంల భద్రతపై సూచనలు ఇచ్చింది. ఫీడ్‌బ్యాక్ ఎక్కువగా రాజకీయ వివాదాలతో ముడిపడి ఉంది.ఏపీలో ముందస్తుగా మూడు నెలల ముందుగానే ఎన్నికలు నిర్వహించాలనుకుంటున్న ఎస్ఈసీ.. ఈవీఎంలు వాడాలంటే అన్నిపార్టీల అభిప్రాయాలు తెలుసుకోవాల్సి ఉంటుంది. అయితే రాజకీయ పార్టీలు అంగీకరించడం కష్టమన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఈవీఎంలపై వైసీపీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో బ్యాలెట్ ఓట్ల ద్వారానే వైసీపీకి బుద్ధి చెప్పాలని టీడీపీ కూడా అనుకుంటోంది. అందుకే ఏపీలో రాజకీయ పార్టీలు స్థానిక ఎన్నికలను బ్యాలెట్ల ద్వారానే నిర్వహించాలని డిమాండ్ చేసే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

కూటమిలో టెన్షన్.. టెన్షన్

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియరైంది. దానికి సంబంధించి సర్కార్‌కు పలు సూచనలు ఇచ్చింది రాష్ట్ర ఎన్నికల కమిషన్. మున్సిపల్, పంచాయితీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎలక్షన్స్‌కు సిద్ధం కావాలంటూ? ఒక షెడ్యూల్‌తో కూడిన వివరాలు అందజేసింది కమిషన్. వచ్చే ఏడాది జనవరిలోపు మున్సిపాలిటీలకు, ఆ తర్వాత జులైలోపు పంచాయతీలు, జడ్పిటిసి?.ఎంపిటిసీలకు ఎన్నికలు జరపాలని సూచించింది. దీంతో అధికార యంత్రాంగం కూడా ఆ దిశగా అడుగులు వేయబోతోంది. అదంతా ఒక ఎత్తయితే?. ఎన్నికల సంఘం నిర్ణయం తర్వాత కూటమి పార్టీల్లో కొత్త చర్చ మొదలైందట. మూడు పార్టీల నడుమ ఎంత వరకు సయోధ్య ఉందన్న విషయంలో వాళ్ళకే అనుమానాలు ఉన్నట్టు తెలుస్తోది. నిస్సందేహంగా? పై స్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకత్వాల మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవని, అదే కిందికి వచ్చేసరికి ప్రశ్నార్ధకమేనన్న చర్చ నడుస్తోంది పొలిటికల్ సర్కిల్స్‌లో. గ్రామ, మండల స్థాయిలో?, కొన్ని చోట్లయితే నియోజకవర్గ లెవల్‌లో కూడా మూడు పార్టీల మధ్య అనైక్యత కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని అంటున్నారు.కూటమి స్థానిక నేతల మధ్య సఖ్యత చాలా తక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో?. లోకల్ బాడీస్ ఎన్నికల్ని ఎలా ఎదుర్కోవాలి, ఓటింగ్ మీద దాని ప్రభావం ఎలా ఉంటుందన్న చర్చ జరుగుతోందట నేతల మధ్య. ఇలాంటి వాతావరణంలో అసలు క్యాడర్ కలిసి పనిచేస్తుందా? వాళ్ళకని వీళ్ళు, వీళ్ళకని వాళ్ళు అలకలు, పంతాలతో మొదటికే మోసం తెస్తారా అన్న ఆందోళన సైతం పెరుగుతున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలైంది. ఇప్పటివర కు పై స్థాయిలో ఐక్యత బానే ఉన్నా..కింది లెవల్‌లో మాత్రం కొన్ని చోట్ల క్యాడర్, లీడర్స్ రగిలిపోతున్నపరిస్థితి కనిపిస్తోంది. ఇదే ఇప్పుడు ముఖ్య నాయకుల్ని టెన్షన్ పెడుతున్నట్టు తెలుస్తోంది. ఒక పక్క యూరియా కొరత ఆందోళనలు, రైతులు రోడ్డెక్కడం లాంటివి కంగారు పెడుతున్నాయట.ఈ ప్రభావం కూడా స్థానిక ఎన్నికలపై పడుతుందా అన్న అనుమానాలు ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో టీడీపీ జనసేన మధ్య ఐక్యత పై అనేక అనుమానాలు ఉన్నాయంటూ స్వయంగా రెండు పార్టీల ముఖ్య నేతల మధ్యనే మాటలు నడుస్తున్నాయట. ప్రధానంగా?. ఉమ్మడి ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో టీడీపీ జనసేన నేతల మధ్య క్షేత్ర స్థాయిలో సమన్వయం కుదరడం లేదని తెలుస్తోంది.ఇదే పరిస్థితి కంటిన్యూ అయితే స్థానిక ఎన్నికలపై ప్రభావం చూపిస్తుందన్న భయాలు పెరుగుతున్నాయట. ప్రభుత్వం భారీ ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా?.జనంలోకి సరిగ్గా తీసుకు వెళ్లలేకపోతున్నా మని, ఎమ్మెల్యేలు కూడా ఈ విషయంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదని ఇటీవల సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో ఎన్నికలకు వెళ్ళాలి. ఇలా అయితే ఎలాగంటూ? తాజా క్యాబినెట్ మీటింగ్ తర్వాత సీఎం మంత్రులతో అన్నట్టు సమాచారం. ఎమ్మెల్యేలు, మంత్రులు అలర్ట్‌గా ఉంటేనే?..కింది స్థాయిలో క్యాడర్ సరిగ్గా ఉంటుందని సీఎం అన్నట్టు తెలిసింది. ప్రభుత్వం..ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటన్నిటినీ జనంలోకి తీసుకు వెళ్తేనే స్థానికం లో మాంచి ఫలితాలు వస్తాయని అంటు న్నారు మాడు పార్టీల పెద్దలు. అందుకు తగ్గట్టు కింది స్థాయిలో సమన్వయం పెంచేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేయాలనుకుంటున్నారట కూటమి పెద్దలు

## బిజెపి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుంది

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు: బొరగం వెంకటలక్ష్మి




జీలుగుమిల్లి సెప్టెంబర్10(శ్రీచక్ర) బిజెపి కుటుంబ సభ్యులను కోల్పోవడం బాధాకరంగా ఉందని, పుట్టిన వారు గిట్టక మాలరని శాస్త్రం బోధిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వెంకటలక్ష్మి అన్నారు. ఇవాళ జీలుగుమిల్లి మండలంలో స్థానిక గ్రామ నివాసి బిజెపి నాయకులు దార వీరభద్రరావు మృతి చెందడం పార్టీకి లోటు అని అన్నారు. కామయ్యపాలెం పంచాయతీలోని పేరం మహాలక్ష్మి మృతి చెందడంతో పేరం జగదీశ్వరరావుని పరామర్శించారు. వీరి ఇరువురికి పార్టీ అండదండలు పుష్కలంగా ఉంటాయని మండల పార్టీ చేదోడు వాదోడుగా ఉంటుందని ఆమె అన్నారు. ఏ కార్యక్రమంలోనైనా బిజెపి నాయకులు మేము ఉంటాము అని ముందుకు ఉంటారని అన్నారు.దారా మధు. పేరం జగదీశ్వరరావు పరామర్శించిన వారిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోరగం వెంకటలక్ష్మి బిజెపి జిల్లా మాజీ ఏలూరు జిల్లా కార్యదర్శి సభ్యులు చాత్రాతి ప్రసాదు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కేఎల్ ప్రసాద్, రేపాక గోపాలం బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మణ్ జీలుగుమిల్లి సోషల్ మీడియా కన్వీనర్ బి ఎస్ రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు బాలు, ఊ డా శ్రీనివాసరావు, నెహ్రూ రెడ్డి, సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సేవాపక్వాడ కార్యసాల



రామచంద్రపురం, సెప్టెంబర్ 10 (శ్రీచక్ర) రామచంద్రాపురం పట్టణంలో పట్టణ బిజెపి అధ్యక్షులు దునే శ్రీనివాసు అధ్యక్షతన పట్టణ సేవాపక్వాడ కార్యసాల నిర్వహించారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మండల కమిటీ లతో వర్క్ షాప్ నిర్వహించారు.ఈ నెల 17 వ తేదీన ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవాపక్వాడ్ 2025 పక్షోత్సవాలు గురించి నిర్వహించిన ఈ వర్క్షాప్ కి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కో కన్వీనర్ సలాది శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ రానున్న ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ ద్వారా ప్రజలలో వారి జన్మదినాన్ని జరపాలని కార్యకర్తలకు సూచించారు. మోడీ ప్రవేశపెట్టిన వికసిత భారత్, ఆత్మ నిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దునే శ్రీనివాసు,పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి,మాజీ అధ్యక్షులు రాఘవేంద్ర రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు,రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులు గానాల కళ్యాణ్, సీనియర్ నాయకులు యంద్ర బుల్లబ్బులు, కుప్పెల సూర్యనారాయణ, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు బంగారు అవకాశం



గుంటూరు, సెప్టెంబర్ 10, డ్వాక్రా మహిళలకు మంచి ఛాన్స్.. సొంతంగా వ్యాపారం చేసుకోవచ్చు. అందుకు కావాల్సిన రుణాలను బ్యాంక్ లింకేజీ రుణాలుగా అందిస్తారు. లేదా స్త్రీ నిధి, ఉన్నతి పథకంలో కేటాయిస్తారు. అయితేం ఇది అందరికీ కాదండోయ్. గుంటూరు జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు మాత్రమే. డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో డీఆర్‌డీఏ వారితో కొరమీను పెంపకం యూనిట్లు ఏర్పాటు చేయించాలనే ఆలోచనలో ఉంది. త్వరలోనే యూనిట్లు కూడా ఏర్పాటు కానున్నాయిమహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేలా, ఆర్థికంగా సొంత కాళ్లపై వారు నిలబడేలా చేయాలనే ఉద్దేశంతో కొత్త పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే స్వయం సహాయక సంఘాలు ఏర్పాటయ్యాయి. స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉండే మహిళలకు రాయితీ రుణాలు, ఇతరత్రా సౌకర్యాలు కల్పి?స్తూ అండగా నిలుస్తోంది ప్రభుత్వం. ఈ క్రమంలోనే ఏపీలోని డీఆర్‌డీఏ స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఓ కొత్త ప్రణాళిక రూపొందించింది. అదే కొరమీనుల పెంపకం. డ్వాక్రా సంఘాల మహిళలకు కొరమీనుల పెంపకం యూనిట్లను కేటాయించి ఉపాధి కల్పించే ఆలోచన చేస్తోంది.ఇందులో భాగంగా గుంటూరు జిల్లాలో కొరమీనుల పెంపకం యూనిట్లను డీఆర్‌డీఏ ఏర్పాటు చేస్తోంది. వీటి ద్వారా డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించాలని భావిస్తోంది. సెప్టెంబర్ రెండో తేదీన గుంటూరు జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, అనుబంధ శాఖల అధికారులను డీఆర్‌డీఏతో కలిసి పనిచేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే కొరమీను పెంపకం యూనిట్ల ప్రతిపాదనను మత్స్యశాఖ అధికారులు చేశారు. అందులో భాగంగా మొదటి దశలో.. గుంటూరు నగరం, పొన్నూరు, తెనాలిలోని డ్వాక్రా సంఘాల మహిళలకు కొరమీను పెంపకం యూనిట్లు కేటాయిస్తారు.రెండో దశలో మంగళగిరి, తాడేపల్లిలో ఏర్పాటు చేస్తారు. డ్వాక్రా సంఘాల సభ్యులుగా ఉండి, ఆసక్తి కలిగిన మహిళలకు డీఆర్డీఏ, వెలుగు అధికారులు కొరమీను పెంపకం యూనిట్ల ఏర్పాటులో సహకారం అందిస్తారు. ఒక్కో యూనిట్ కోసం రూ.1.50 లక్షల నుంచి రూ.3 లక్షలు ఖర్చు కానుంది.

# స్పోర్ట్స్ న్యూస్

## టీమిండియా విజేతగా నిలవాలంటే అది కలిసిరావాలి!




ఆసియా కప్ 2025 టోర్నీలో తొలి పోరుకు టీమిండియా సన్నద్ధమైంది. మరికొద్ది క్షణాల్లో యూఏఈతో జరిగే మ్యాచ్‌తో టీమిండియా తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. టైటిల్ ఫేవరేట్‌గా.. టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా టీమిండియా బరిలోకి దిగుతుంది. యూఏఈపై గెలవడం టీమిండియాకు పెద్ద కష్టం కాకపోవచ్చు. ఈ గెలుపుపై ఎవరికీ సందేహాలు కూడా లేవు. తర్వాతి పోరులో తలపడాల్సింది చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో కావడంతో ఈ మ్యాచ్‌ను భారత్ సన్నాహకంగా ఉపయోగించుకోనుంది. అయితే ఈ టోర్నీలో టీమిండియా హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నా.. పరిస్థితులు కలిసి రావాలి. లేదంటే ఘోర పరాజయం తప్పదు. ఎందుకంటే టీ20 ఫార్మాట్‌లో ఏ జట్టును తక్కువ అంచనా వేయలేం. అంతేకాకుండా క్షణాల్లో మ్యాచ్ స్వరూపం మారిపోతుంది.ముఖ్యంగా యూఏఈ పిచ్‌లు స్పిన్‌కు అనుకూలంగా ఉంటాయి. అంతేకాకుండా డ్యూ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి టాస్ గెలిచిన జట్లకే అడ్వాంటేజ్ లభిస్తోంది. బిగ్ మ్యాచ్‌ల్లో టీమిండియా టాస్ గెలవకపోతే.. వరల్డ్ క్లాస్ బౌలర్లు కూడా సాధారణ ఆటగాళ్లుగా మారిపోతారు. హాంగ్ కాంగ్, అఫ్గాన్ మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో డ్యూ ప్రభావం స్పష్టంగా కనిపించింది. రషీద్ ఖాన్ వంటి వరల్డ్ క్లాస్ స్పిన్నర్ కూడా డ్యూ కారణంగా తడబడ్డాడు. బంతిపై పట్టు చిక్కకపోవడంతో పరుగులు సమర్పించుకున్నాడు. ఈ క్రమంలోనే టాస్ గెలిచిన జట్లు ముందుగా బౌలింగ్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే డ్యూ కారణంగా భారీ లక్ష్యాలను కూడా కాపాడుకోలేని పరిస్థితి ఉంటుంది.యూఏఈ వేదికగానే జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా ఓటమెరుగని జట్టుగా టైటిల్ అందుకుంది. కానీ అది వన్డే ఫార్మాట్. టీ20 ఫార్మాట్‌లో పరిస్థితులు చాలా వేగంగా మారుతుంటాయి. భారత్ ఉన్న గ్రూప్-ఏలో పాకిస్థాన్‌తో మినహా మరే జట్టుతో భారత్‌కు గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం లేదు. కానీ సూపర్ 4లో శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో టాస్ గెలవడం టీమిండియాకు కీలకం. లేకుంటే ఇబ్బంది తప్పదు. యూఏఈ వేదికగానే జరిగిన 2021 టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా ఘోర పరాజయాన్ని చవిచూసింది.లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. ఆ టోర్నీలో టాస్.. టీమిండియాపై తీవ్ర ప్రభావం చూపింది. యూఏఈ వేదికగా జరిగిన టోర్నీల్లో చాలా వరకు టాస్ గెలిచిన జట్లే విజయం సాధించాయి. ఈ క్రమంలోనే టీమిండియా టాస్ గెలవడం అత్యంత కీలకమని క్రికెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు. భారత కెప్టెన్లకు మాత్రం టాస్ విషయంలో సరైన రికార్డ్ లేదు. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ గత 15 మ్యాచ్‌ల్లో వరుసగా టాస్ ఓడిపోయింది. ఇదే ఇప్పుడు అభిమానులను కలవరపెడుతుంది.

## ఆ 5 సిక్స్‌లు.. జీవితాన్నే కాదు నా ప్రేమను నిలబెట్టాయి: రింకూ సింగ్

ఐపీఎల్ 2023 సీజన్‌లో రింకూ సింగ్ ఐదు బంతులకు ఐదు సిక్స్‌లు బాది అందరి దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన నాటి మ్యాచ్‌లో కేకేఆర్ తరఫున బరిలోకి దిగిన రింకూ సింగ్.. యశ్ దయాల్ వేసిన ఆఖరి ఓవర్‌లో ఈ ఫీట్ సాధించాడు. కేకేఆర్ విజయానికి 28 పరుగులు అవసరం కాగా.. రింకూ చివరి ఐదు బంతులకు ఐదు సిక్స్‌లు బాది సంచలన విజయాన్నందించాడు. ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో రింకూ సింగ్ యావత్ క్రికెట్ ప్రపంచాన్ని తనవైపు తిప్పుకున్నాడు. ఈ ఐదు సిక్స్‌లు రింకూ సింగ్ జీవితాన్నే మార్చేసాయి. ఆ తర్వాత భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన రింకూ సింగ్.. టీమిండియా ఫినిషర్‌గా గుర్తింపు పొందాడు. ఆసియా కప్ 2025 కోసం ఎంపిక చేసిన భారత జట్టులోనూ అతనికి అవకాశం దక్కింది.తన జీవితాన్ని మార్చిన ఆ ఐదు సిక్స్‌లు.. యూపీ ఎంపీ ప్రియ సరోజ్‌తో తన ప్రేమను కూడా నిలబెట్టాయని తాజాగా రింకూ సింగ్ వెల్లడించాడు. ఈ ఐదు సిక్స్‌లతో దేశవ్యాప్తంగా తనకు



గుర్తింపు లభించిందని, అది తమ ప్రేమకు ఉపయోగపడిందని చెప్పాడు. తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రింకూ సింగ్ ఈ విషయాలను పంచుకున్నాడు. ఐదు సిక్స్‌లు బాదిన అనంతరం ప్రియా సరోజ్.. ఫోన్‌లో ఏడ్చిందని రింకూ సింగ్ తెలిపాడు.'ఆ రోజు ప్రియ ఫోన్‌లో ఏడ్చేసింది. సాచి దీదీ(నితీష్ రాణా భార్య) ఆమె భావోద్వేగానికి లోనైందని నాకు చెప్పారు. అది నాకు చాలా ముఖ్యమైన రోజు. ఐదు బంతులకు ఐదు సిక్స్‌లు కొట్టడంతో నా పేరు ఈ దేశానికి తెలిసింది. అప్పుడే ప్రియా సరోజ్‌తో నా పెళ్లికి మార్గం సుగుమమైందని నేను భావించాను. ఎందుకంటే అప్పటి వరకు రింకూ సింగ్ ఎవరో ప్రియా సరోజ్ తండ్రికి తెలియదు. ఆయనకు క్రికెట్‌పై పెద్దగా ఆసక్తి లేదు. దాంతో నేను ఎవరో ఆయనకు తెలిసే అవకాశం లేదు.ఆ ఐదు సిక్స్‌లు నా జీవితాన్ని మార్చేసింది. నా జీవితంలో నేను పడ్డ కష్టానికి ఆ మ్యాచ్‌లో ప్రతిఫలం దక్కింది. ఆ ఇన్నింగ్స్‌తోనే నాకు నా ఫాలోవర్స్ పెరిగారు. ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్ సంఖ్య రెట్టింపు అయ్యింది. దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. ఆ రాత్రి నుంచే నా జీవితం పూర్తిగా మారిపోయింది. పేరు, గుర్తింపు, ఫాలోవర్స్ అన్నీ ఆ రోజే ఆ దేవుడు నాకు ఇచ్చాడు.'అని రింకూ సింగ్ చెప్పుకొచ్చాడు.సమాజ్‌వాద్ పార్టీ ఎంపీ అయిన ప్రియ సరోజ్‌తో రింకూ సింగ్‌కు నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. అతి త్వరలోనే ఈ ఇద్దరూ వివాహ బంధంతో ఒక్కటి అవ్వనున్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన రింకూ సింగ్‌తో రాజకీయ కుటుంబానికి చెందిన ప్రియ సరోజ్ ఎలా పరిచయమైందని, ఈ వివాహం ఎలా సెట్ అయ్యిందని అంతా ఆశ్చర్యపోయారు. పెద్దలు కుదిర్చిన వివాహమని చాలా మంది అనుకున్నారు. కానీ తాము సుదీర్ఘ కాలంగా ప్రేమించుకొని పెద్దల అంగీకారంతో ఒక్కటయ్యామని రింకూ సింగే స్వయంగా చెప్పాడు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అయిన పరిచయం, స్నేహంగా మారి.. ప్రేమగా చిగురించి.. వివాహ బంధానికి దారి తీసిందన్నాడు.2024 ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని మచిలీషహర్ నుంచి ప్రియ సరోజ్ ఎంపీగా ఎన్నికైంది. బీజేపీ అభ్యర్థి బీపీ సరోజ్‌ను 35 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడించింది. ఆర్ట్స్ న్యాయవాద విద్యలో ప్రియ సరోజ్ డిగ్రీ పూర్తి చేసింది. మరోవైపు రింకూ ఆసియా కప్ 2025 కోసం సిద్ధమవుతున్నాడు.

## పృథ్వీ షాకు రూ.100 జరిమానా

టీమిండియాకు దూరంగా ఉన్న స్టార్ క్రికెటర్ పృథ్వీ షాపై ముంబైలోని దిండోషి కోర్టు రూ. 100 జరిమానా విధించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ సప్నా గిల్ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు ఇచ్చిన నోటీసులకు స్పందించనందుకు ఈ జరిమానా విధించడం జరిగింది. న్యాయస్థానం పదేపదే అవకాశం ఇచ్చినా పృథ్వీ షా నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో ఈ చర్య తీసుకున్నారు.ఈ వివాదం ఫిబ్రవరి 2023లో ముంబైలోని అంధేరిలో ఉన్న ఒక పబ్ బయట మొదలైంది. ఒక సెల్ఫీ తీసుకోవడం విషయంలో పృథ్వీ షా, సప్నా గిల్ మధ్య వాగ్వాదం జరిగింది. ఈ ఘటన తర్వాత సప్నా గిల్, పృథ్వీ షా తనను వేధించారని ఫిర్యాదు చేసింది. మొదట పోలీసులు సప్నా గిల్‌ను ఈ దాడి కేసులో అరెస్ట్ చేశారు. అయితే గిల్ ఫిర్యాదును పోలీసులు నమోదు చేయకపోవడంతో ఆమె నేరుగా మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించింది.బెయిల్ పొందిన తర్వాత సప్నా గిల్ తన లాయర్ ద్వారా పృథ్వీ షా, అతని స్నేహితుడు ఆశిష్ యాదవ్, ఇతరులపై వేధింపుల ఫిర్యాదు చేసింది. ఆమె తన పిటిషన్‌లో భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లోని కీలక సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరింది. భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లోని సెక్షన్లు 354 (వేధింపులు), 509 (మహిళల గౌరవానికి భంగం కలిగించే ఉద్దేశంతో మాట్లాడటం లేదా సంజ్ఞలు చేయడం), 324 (ప్రమాదకరమైన ఆయుధాలు లేదా




సాధనాలతో ఉద్దేశపూర్వకంగా గాయపరచడం) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరింది. పృథ్వీ షా, అతని స్నేహితుడు బ్యాట్‌తో దాడి చేశారని ఆమె ఆరోపించింది. ఈ సంఘటనకు సంబంధించిన ఒక వీడియో కూడా వైరల్ అయింది. ఈ కేసులో విచారణ కొనసాగుతుండగానే.. కోర్టు నోటీసులకు స్పందించిన పృథ్వీ షాపై ఈ జరిమానా విధించడం జరిగింది. న్యాయస్థానం దృష్టిలో ఈ జరిమానా చిన్నదే అయినా.. అది కోర్టు ఆదేశాలను ధిక్కరించినందుకు ఓ హెచ్చరికగా భావించవచ్చు.

## యూట్యూబర్ సప్నాగిల్ వివాదం.. క్రికెటర్ పృథ్వీ షాకు కోర్టు జరిమానా




యూట్యూబర్ సప్నాగిల్ తో వివాదం కేసులో టీమ్ఇండియా క్రికెటర్ పృథ్వీ షా కు షాక్ తగిలింది. ఆయనకు కోర్టు ఫైన్ వేసింది. సప్నాగిల్ దాఖలు చేసిన పిటిషన్‌కు సమాధానం ఇవ్వకపోవడంతో కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జూన్ 13న క్రికెటర్ తరఫున న్యాయవాదికి చివరి అవకాశం ఇచ్చినప్పటికీ.. ఆయన ఇంకా స్పందన దాఖలు చేయలేదని పేర్కొంది. ఈ మేరకు రూ.100 ఫైన్ కట్టాలని ముంబై దిండోషి సెషన్స్ కోర్టు ఆదేశించింది. అంతేకాదు, పృథ్వీ షాకు మరో అవకాశం కల్పిస్తూ.. తదుపరి విచారణ డిసెంబరు 16కి వాయిదా వేసింది.2023లో ఆంధేరి బార్‌లో పృథ్వీ షా, అతడి స్నేహితుడు అశిష్ యాదవ్‌లు తమతో గొడవ పడ్డారని.. ఇద్దరూ తమపై బేస్‌బాల్ బ్యాటుతో దాడి చేశారని సప్న గిల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అతడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరింది. కానీ, పోలీసులు పట్టించుకోలేదు. అయితే.. సప్న అనవసర రాద్ధాంతం చేస్తుందని, తనను కావాలనే ఇరికిస్తోందని షా సైతం ఆమెపై కంప్లైంట్ చేశాడు. దాంతో, సప్న ముంబై కోర్టును ఆశ్రయించింది.

## టి-20 సిరీస్‌కి ముందు సౌతాఫ్రికాకు బిగ్ షాక్




మూడు వన్డేలు, మూడు టి-20ల సిరీస్‌ల కోసం సౌతాఫ్రికా జట్టు ప్రస్తుతం ఇంగ్లండ్‌లో పర్యటిస్తోంది. ఇప్పటికే ఆతిథ్య జట్టుతో జరిగిన వన్డే సిరీస్‌ని సఫారీ జట్టు 2-1 తేడాతో కైవసం చేసుకుంది. ఇవాళ్టి (సెప్టెంబర్ 10) నుంచి ఇరు జట్ల మధ్య టి-20 సిరీస్ ప్రారంభంకానుంది. అయితే ఈ మ్యాచ్‌కి ముందు సౌతాఫ్రికా జట్టకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా కీలక ఆటగాడు డేవిడ్ మిల్లర్ ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఇటీవల జరిగిన హండ్రెడ్ లీగ్‌లో నార్తెన్ సూపర్‌ఛార్జర్స్ జట్టు తరఫున ఆడుతున్న సమయంలో మిల్లర్ హ్యామ్‌స్ట్రింగ్‌కి గాయమైంది.ఆ గాయం నుంచి ఇంకా అతడు కోలుకోకపోవడంతో అతను ఈ టి-20 సిరీస్ నుంచి తప్పుకున్నాడు. ఈ విషయాన్ని క్రికెట్ సౌతాఫ్రికా అధికారికంగా ప్రకటించింది. అయితే మిల్లర్ బదులు ఆడే ప్లేయర్‌ని మాత్రం ప్రకటించలేదు. 14 మంది సభ్యులతోనే ఈ సిరీస్‌లో కొనసాగనుంది. మిల్లర్ తాజాగా ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో కూడా పాల్గొనలేదు. కొంతకాలంగా అతడు టి-20లకు మాత్రమే పరిమితమవుతున్నాడు. వన్డేలపై మిల్లర్ ఆసక్తి చూపించకపోయానా.. 2027 ప్రపంచకప్‌లో ప్లాన్స్‌లో ఉంటాడని వన్డే కెప్టెన్ బవుమా వెల్లడించాడు.

## వివాదాస్పద కేసులో.. పృథ్వీషాకు జరిమానా విధించిన కోర్టు

ముంబై: టీం ఇండియా యువ క్రికెటర్ పృథ్వీషాకు ముంబైలోని దిండోషి సెషన్స్ కోర్టు జరిమానా విధించింది. యూట్యూబర్ సప్నాగిల్.. పృథ్వీషా మధ్య జరిగిన వివాదం కేసు ప్రస్తుతం కోర్టులో ఉంది. అయితే ఈ కేసులో సప్నా వేసిన పిటిషన్‌కు సమాధానం దాఖలు చేయడంలో విఫలమైనందున పృథ్వీషాను రూ.100 జరిమానా చెల్లించాలని కోర్టు ఆదేశించింది. షా తరఫు న్యాయవాదికి జూన్ 13నే చివరి అవకాశం కల్పించారు. కానీ, ఇప్పటివరకూ అతడి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో కోర్టు రూ.100 జరిమానా విధిస్తూ.. మరో అవకాశం కల్పించింది. ఈ కేసులో తదుపరి విచారణను డిసెంబర్ 16కు వాయిదా వేసింది. అయితే సప్నా తరఫు న్యాయవాది అలీ కాషిఫ్ ఖాన్.. షా, అతని న్యాయవాదులు కావాలనే కేసును సాగదీస్తున్నారని వాదనలు వినిపించారు. పలుమార్లు సమన్లు జారీ చేసినప్పటికీ.. ఏదో ఒక కారణం చెబుతూ.. కేసులో వాయిదాలు కోరుతున్నారని అన్నారు.అసలేం జరిగిందంటే.. 2023 ఫిబ్రవరి 15వ తేదీన ముంబైలోని ఓ స్టార్ హోటల్ వద్ద పృథ్వీషా . అతడి స్నేహితులపై కొందరు వ్యక్తులు దాడి చేశారని ఆరోపణలు ఉన్నాయి. పృథ్వీషా సెల్ఫీ ఇచ్చేందుకు నిరాకరించడంతో వాళ్లు దురుసుగా ప్రవర్తించి.. అతడి స్నేహితుడి కారును ధ్వంసం కూడా చేశారు. అంతేకాక.. తప్పుడు కేసులు పెడతామని డబ్బులు డిమాండ్ చేశారు. అంతటితో ఆగకుడా పృథ్వీషానే మద్యం మత్తులో తమపై దాడి చేశాడని ఆరోపించారు. ఈ ఘటన కాస్త వివాదాస్పదం కావడంతో పోలీసులు సప్నాగిల్‌తో పాటు మరో 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత మూడు రోజులకు సప్నా కస్టడీ నుంచి బయటకు వచ్చారు. వెంటనే ఆమె పృథ్వీషా, అతని స్నేహితులపై అంథేరీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంతో ఆమె అంథేరీ మెజిస్ట్రేట్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదు స్వీకరించిన కోర్టు ఈ అంశంపై నివేదిక సమర్పించాలని పోలీసులను అదేశించి.. విచారణ జరగాలని పేర్కొంది. ఈ ఉత్తర్వులను సప్నా సవాల్ చేశారు.



# చలి నుండి రక్షణకు



శీతాకాలంలో చాలు శరీరం మానసికంగా, శారీరకంగా తీవ్రంగా ప్రభావితమవుతుంది. సరైన సంరక్షణ లేకపోతే చర్మం, శరోజాలు, గోళ్ల అనారోగ్యానికి గురవుతాయి. ఫలితంగా ముఖంలో వయసు ఛాయలు కనిపిస్తాయి. చలికాలంలో వెచ్చటి సూర్యకిరణాలు మనసుకు ఆనందంగా ఉంటాయి. అలాగని సూర్యరశ్మి నేరుగా చర్మానికి తాకకుండా జాగ్రత్తపడాలి. లేదంటే చర్మంపై ఈ కిరణాల ప్రభావంపడి చర్మం పొడిబారినట్లుగా మారిపోతుంది. నల్లని మచ్చలు ఏర్పడతాయి.సన్‌స్క్రీన్‌లోషన్ వేసవిలో మాత్రమే కాదు చలికాలంలోనూ అవసరమే. బయటికి వెళ్లినపుడు ముఖానికి, చర్మానికి రాసుకోవడం మంచిది. ఇది సూర్యకిరణాల ప్రభావం పడుండా చర్మాన్ని కాపాడుతుంది. ఎండ తీవ్రతతో సంబంధం లేకుండా రాసుకోవాలి. ఒత్తిడి మనల్ని ఎంతగా చిత్తు చేస్తుందో తెలియని విషయం కాదు. దీని నుంచి వీలైనంత దూరంగా ఉండేలా చూసుకోవాలి. లేదంటే చర్మం కాంతిహీనంగా మారుతుంది.యుక్తవయసులోనే వయసు పైబడినట్లు కనిపిస్తారు. ఒత్తిడికి కారణాలను తెలుసుకుని కౌన్సిలింగ్ తీసుకోవడం, స్నేహితులతో మాట్లాడటం, ఆత్మీయులతో సమస్యలను చర్చించడం, పుస్తక పఠనం, చిత్రలేఖనం వంటి అభిరుచులను పెంపొందించుకోవడం చేయాలి. కుటుంబంతో వీలైనంత ఎక్కువ సమయం గడిపితే ఒత్తిడికి దూరంగా ఉండవచ్చు.మంచు, కాలుష్యం కలగసిన స్మాగ్ చర్మంపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఈ కాలుష్యం కారణంగా చర్మం ముడతలు పడిపోవడం, జుట్టు పొడిబారడం, ముఖంపై వృద్ధాప్యఛాయలు కనిపించడం, పిగ్మెంటేషన్‌కు గురికావడం వంటివి ఉంటాయి. దీన్నుంచి రక్షించుకోవాలంటే చర్మకణాల్లోకి మురికి వెళ్లకుండా జాగ్రత్తపడాలి. ఇందుకు నాణ్యమైన క్లెన్సింగ్ ఉత్పత్తులను ఉపయోగిస్తే మంచిది.శీతాకాలం జీవక్రియల వేగం తక్కువగా ఉంటుంది. దాంతో ఒకలాంటి నైరాశ్యం ఆవరిస్తుంది. అందుకే శరీరాన్ని చురుగ్గా ఉంచి, నిరోధకశక్తిని పెంచే ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా తాజా పండ్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. వీటిలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. ఈ కాలంలో కలిగే అలర్జీలకు దూరంగా ఉంచుతాయి.ఎండవల్ల దుష్ప్రభావాలు మనపై పడకుండా చర్మాన్ని కాపాడతాయి. చర్మం పొడి బారకుండా చేసే శక్తి తాజా పండ్లకు ఉంటుంది. రోజు ఆహారంలో మూడు రకాల పండ్లు ఉండేలా చూసు కుంటే మంచిది. చలి కాలం నీళ్లు ఎక్కువగా తాగ లేక పోతాము. అయినా సరే మంచినీళ్లు తాగాల్సిందే.

# ఉన్నత ఉద్యోగానికి ఫెలోషిప్స్

పేద విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నవారికి నాణ్యమైన విద్య అందించడానికి టీచ్‌ఫర్ ఇండియా కృషి చేస్తోంది. విద్య ద్వారా సమాజంలో మార్పులు తీసుకురావడం ఈ ఫెలోషిప్ లక్ష్యం. వ్యవధి రెండేళ్లు. బోధనపై ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైనవారు రెండు నుంచి పదోతరగతి విద్యార్థులకు ఆసక్తి ఉన్న సబ్జెక్టుల్లో బోధించాలి.ముంబయి, పుణె, ఢిల్లీ, హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నైల్లోని కొన్ని పాఠశాలల్లో ఈ సేవలు అందుతున్నాయి. ప్రతినెలా రూ.20,412 హెచ్‌ఆర్ఎ చెల్లిస్తారు. వ్యవధి తర్వాత పలు బహుళజాతి కంపెనీల్లో అవకాశాలు లభిస్తున్నాయి.ఎంపిక విధానం: దరఖాస్తు చేసుకున్న వారికి ఆన్‌లైన్‌లో గంట వ్యవధితో పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ఎంపికైతే ఫోన్ ఇంటర్వ్యూ 30 నిమిషాల పాటు ఉంటుంది. ఈ దశను దాటిన వారిని అసెస్‌మెంట్ సెంటర్‌కు ఆహ్వానిస్తారు. 5 నిమిషాలు బోధించాలి. గ్రూప్ డిస్కషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్ యాక్టివిటీ నిర్వహిస్తారు. అనంతరం గంటపాటు ముఖాముఖి ఉంటుంది. అన్ని దశల్లోనూ సంతృప్తికరంగా ఉంటే ఫెలోషిప్‌లోకి తీసుకుంటారు.యంగ్ ఇండియా ఫెలోషిప్‌లు:వీటిని అశోకా యూనివర్సిటీ అందిస్తోంది. ఈ సంస్థ హరియాణలోని సోనాపేట్‌లో ఉంది. లిబరల్ ఆర్ట్స్ చదువుల్లో దేశంలో పేరున్న వాటిలో ఇదొకటి. యంగ్ ఇండియా ఫెలోషిప్‌లో చేరినవారు కోర్సు అనంతరం తాము కోరుకున్న విభాగం (డిసిప్లిన్) నుంచి పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా ప్రోగ్రామ్ ఇన్ లిబరల్ స్టడీస్ డిగ్రీ అందుకోవచ్చు. కోర్సు వ్యవధి ఏడాది.దేశవ్యాప్తంగా 300 మందికి



అవకాశం కల్పిస్తారు. సమస్యలను పరిష్కరించి, సమాజంపై ప్రభావం కలిగించడంలో కార్యరూపం దాల్చగలిగే ఆలోచనలను ఆహ్వానిస్తారు. కోర్సు,వసతి నిమిత్తం ఏడాదికి రూ.9.45 లక్షలు చెల్లించాలి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి పూర్తిగా ఫీజు మినహాయింపు లేదా రాయితీ లభిస్తుంది.ఎంపిక విధానం:దరఖాస్తుదారుల అకడమిక్ నేపథ్యం, ఆలోచనలు, అభిరుచులు గమనిస్తారు. వడపోతలో ఎంపికైనవారికి టెలిఫోన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. సాధారణంగా ఇది 20 నిమిషాల వ్యవధిలో ఉంటుంది. ఇందులో ఎంపికైనవారిని ఇంటర్వ్యూ కోసం పిలుస్తారు. ఇంటర్వ్యూ రోజే కాంప్రహెన్షన్ పరీక్ష ఉంటుంది. ఆ తర్వాత ముఖాముఖి జరిపి కోర్సులోకి తీసుకుంటారు.అర్హత: యూజీ లేదా పిజి పూర్తిచేసిన వారు, ప్రస్తుతం ఆఖరు సంవత్సరం కోర్సులు చేదువుతున్నవారు దరఖాస్తు చేసు?వచ్చు. మంచి విద్యానేపథ్యం కలిగి ఉండాలి.ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌కు ప్రాధాన్యం ఉంటుంది. రిటన్, వెర్బల్ కమ్యూనికేషన్ స్కిల్స్ బాగుండాలి. రౌండ్ 2 ప్రవేశాలకు ఫిబ్రవరి 2, రౌండ్ 3 ప్రవేశాలకు మార్చి 31,2020

# ఇంగువతో లాభాలు



ఇంగువ ఇదొక ఘాటైన సుగంధ ద్రవ్యం పొడిగా.. ముద్దగా.. రెండు రకాల్లో లభ్యమవుతుంది. పులిహోర, రసం, సాంబారు, పచ్చళ్లు అన్నింట్లో వాడతాం. పదార్థాలు బూజు పట్టకుండా చేస్తుంది. ఇంగువను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం లాంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఈ పొడిలోని యాంటీ బయోటిక్, యాంటీ వైరల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శ్వాస ఇబ్బందులను తగ్గిస్తాయి. సెనగగింజ పరిమాణంలో బెల్లం మధ్యలో పెట్టి తీసుకుంటే నెలసరి సమయంలో వచ్చే పొత్తి కడుపు నొప్పి తగ్గుతుంది. కప్పు నీళ్లను బాగా మరిగించి చిటికెడు ఇంగువ వేసి రోజులు రెండు మూడు సార్లు తాగితే తలనొప్పి మాయమవుతుంది. సెనగ గింజంత ఇంగువను వాము, బెల్లంతో కలిపి తీసుకుంటే నులిపెరుగుల సమస్య ఉండదు.అన్నంలో మొదటి ముద్దను నెయ్యి, వాము, ఇంగువతో కలిపి తీసుకుంటే అజీర్తి సమస్యలుండవు.

# మొలకల్లో పోషకాలు

తృణధాన్యాలను మొలకెత్తించే తింటే ఎంత మంచిదో పెద్దవాళ్లు చెబుతుంటారు. మొలకెత్తేవరకు ఉంచడమంటే కొంత పని అయినప్పటికి అందులో ఉండే పోషకాలు ధాన్యాలను పిండిరూపంలో తీసుకునేకన్నా కూడా ఎక్కువ పోషకాలు ఉంటాయి. అంతేగాక కొంతమంది అమ్మాయిల్లో హార్మోన్ల అసమతుల్యత ఇబ్బంది పెడుతుంటుంది. దాంతో ఏదో ఒక అనారోగ్యానికి గురవుతుంటారు. అటువంటప్పుడు మొలకల్ని తీసుకుంటే మంచిది. మొలకలతో సి విటమిన్ ఎక్కువగాదొరుకుతుంది. శరీరంలోని వ్యర్థాలు పూర్తిగా తొలగిపోతాయి. జుట్టు కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు రక్తసరఫరా చేయడంలో మొలకల్లోని పోషకాలు కీలక పాత్ర వహిస్తాయి. వీటిని తీసుకుంటే మెదడు పనితీరు చురుగ్గా ఉండటమే కాదు ఏకాగ్రత కుదురుతుంది.ఒత్తిడి అదుపులో ఉంటుంది. ముఖ్యంగా బీన్స్, నట్స్, గింజల నుండి మాంసకృత్తులు బాగా అందుతాయి. తృణధాన్యాల మొలకల్లోను మాంసకృత్తులు దొరుకుతాయి. ఇవి కండరాలను దృఢంగా ఉంచుతాయి. బరువు తగ్గాలనుకునే వారు వీటినిఎంత ఎక్కువ తీసుకుంటేఅంత మంచిది.వీటిలో లభించే పీచు జీర్ణవ్యవస్థ పని తీరును పెంచుతుంది. మొలకల్లో జింక్, ఇనుము, కాల్షియం ఎక్కువగా లభిస్తాయి. ఇవన్నీ శరీరంలోని అన్ని అవయవాలకు ప్రాణవాయువును సక్రమంగా సరఫరా చేస్తాయి.ముఖ్యంగా జింక్ సంతాన సాఫల్య సమస్యల్ని దూరం చేస్తుంది. పెసలు, సెనగలు, గోధుమలు, బార్లీ, మెంతులు, అవిసెగింజలు, రాగులు, జొన్నలు ఇలా అన్నింటినీ మొలకలు వచ్చేలా చేసుకోవచ్చు. వాటిని ఓ రోజంతా నానబెట్టి మర్నాడు మెత్తని వస్త్రంలో మూటలా కడితే మొకలు వస్తాయి. అలాగే తినడం ఇష్టంలేని వారు ఎండబెట్టి పొడిలా చేసుకోవచ్చు. చపాతీ పిండిలో కొద్దిగా కలుపుకోవచ్చు. లేదా జావలా చేసుకుని తాగినా మంచి ఫలితం ఉంటుంది.



# అల్పాహారంగా ఆపిల్



కొంతమందికి వేళకు తినే సమయం ఉండదు. అలాగని పొట్టమాడ్చుకోవడం వల్ల ప్రయోజనం లేదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా పోషకాహారం తీసుకునేలా చూసుకోవాలి. యాపిల్ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధకశక్తిని పెంచుతాయి. టిఫిన్ తినే సమయం లేనివారు ఒక యాపిల్ తినవచ్చు. ఆకలి తీరుతుంది.ఆరోగ్యంగా ఉండడంతో పాటు బరువూ అదుపులో ఉంటుంది. ఆడవారికి పని ఒత్తిడి మామూలే. అలాంటప్పుడు డార్క్ చాక్లెట్ చిన్న ముక్కను చప్పరించవచ్చు. అల్పాహాయం తీసుకునేందుకు సమయం లేనప్పుడు ఒక రెండు బ్రెడ్ స్లైస్‌లు తిన్నా చాలు. శరీరానికి అవసరమైన శక్తి అందుతుంది. ఒక అరటిపండు తీసుకున్నా మంచిదే. దాంతో పాటు గ్లాసు పాలు తాగితే మరీ మంచిది. సాయంత్రం పూట ఆకలి అనిపిస్తే సమోసా, బజ్జీల్లాంటివి తినే బదులు ఒక పండు లేదా క్యారెట్, కీరా ముక్కలు, నట్స్, గుమ్మడి తింటే పోషకాలు అందుతాయి. పొట్ట నిండినట్లుగా ఉంటుంది.

# చేతులు వణుకుతుంటే..

మన శరీరాలు చాలా క్లిష్టమైనవి. అప్పుడప్పుడు పనిచేసే అవయవాల దగ్గర నుంచి అస్సలు నిద్రపోని మెదడు దాకా ప్రతి వ్యవస్థ ఒకదానితో ఒకటి పనిచేస్తుంది. అందుకే ఎప్పుడైనా లోపం కనిపిస్తే శరీరంలో కదలికలు మొదలవుతాయి. శరీరం మనకు వివిధ రకాలుగా ఏదో చెప్పాలని చూస్తుంటుంది. చేతులు వణకడం షివరింగ్ ప్రస్తుతం చాలా మందిలో చూస్తుంటాం. శక్తి లేకపోవడంతో వణుకు సాధారణం. కానీ ఈ రోజుల్లో టీనేజ్‌లో ఉన్న వారికి కూడా ఈ ఇబ్బందులు. ముఖ్యంగా చేతి వణుకు చాలా మందికి ఉన్న సమస్య. అస్పష్టమైన కలలు రావడం, కండరాలు బిగిసుకుపోవడం లాంటివన్నీ పార్కిన్‌సన్ వ్యాధికి సంకేతాలు కావచ్చు. రాసేటప్పుడు చేతులు వణుకుతున్నట్లుగా అనిపిస్తే లేదా మెడ ఇతర భాగాలు మన ప్రమేయం లేకుండా కదులుతున్నట్లుగా అనిపిస్తే మాత్రం న్యూరాలజిస్టును సంప్రదించడం మంచిది.వీటిలో రెండు రకాలుంటాయి. వీటిలో ఒకటి సడలింపు, ఇది కండరాలు విశ్రాంతిగా ఉన్నప్పుడు





సంభవిస్తుంది. మరొకటి టైమింగ్ వణుకు, ఇది పని సమయంలో సంభవిస్తుంది. మల్టిపుల్ స్క్లెరోసిస్ అని పిలువబడే బహుళ రుగ్మత ఉన్నవారు హ్యాండ్ స్ట్రోక్‌తో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. శరీర కదలికలను నియంత్రించే కేంద్ర నాడీ వ్యవస్థ మార్గాలు దెబ్బతినడం వల్ల ఈ బలహీనత ఏర్పడుతుంది. ధమనులలో రక్తం గడ్డకట్టినప్పుడు, ఇది మెదడుకు ప్రవహించే రక్తాన్ని అడ్డుకుంటుంది. దీనివల్ల మెదడుకు స్ట్రోక్ వస్తుంది. ఇది వణుకుడుకు కారణమయ్యే మన నాడీ మార్గాల్లో లోపాలను కలిగిస్తుంది.శారీరక మెదడు దెబ్బతినడం నాడీ వ్యవస్థను కూడా ప్రభావితం చేసుతంది. మెదడుకు అంతరాయం కలిగిస్తుంది. కొన్ని నరాలు ప్రభావితమైనప్పుడు, అది ప్రకంపనలకు కారణమవుతుంది. పార్కిన్‌సన్స్ వ్యాధితో బాధపడుతున్న చాలా మందికి కూడా ఆవర్తన వణుకు ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.అదే సమయంలో, విశ్రాంతి సమయాల్లో కూడా వణుకు రెండు చేతుల్లోనూ సంభవించే అవకాశం ఉంది. వణుకు సాధారణంగా శరీరం ఒక వైపు నుండి మొదలై శరీరమంతా వ్యాపిస్తాయి. మితమైన నుండి తీవ్రమైన వణుకు ఉంటుంది.ఇది చాలా సాధారణ ఆపరేటింగ్ డిజార్డర్. దీనికి కారణం ఇంకా కనుగొనబడలేదు. ఈ వణుకు సాధారణంగా శరీరం రెండు వైపులా ప్రభావితం చేస్తుంది. అయితే సాధారణంగా చేయి ఎక్కువగా ఉపయోగించే వైపును ప్రభావితం చేస్తుంది.ఇది పనిచేస్తున్నప్పుడు లేదా విశ్రాంతిగా ఉన్నప్పుడు రావచ్చు. ఇది వారసత్వం ద్వారా వ్యాప్తి చెందే అవకాశం ఉందని చెబుతారు. ఎవరికైనా డిస్టోనియా ఉంటే, వారి మెదడు అవయవాలు చెడు వార్తలను పంపుతాయి. దీనివల్ల కండరాలు అధికంగా వాడటం, పనిచేయకపోవడం, కొన్నిరకాల కదలికలు వస్తాయి. ఈ లోపం యువతకు శరీరంలోని ఏదైనా కండరాలలో సంభవిస్తుంది.కెఫిన్, యాంఫేటమిన్లు వంటి కండర సంకోచాల వాడకాన్ని తగ్గించాలి. ఇవి శరీరంలో వణుకు నుండి గొప్ప ఉపశమనం ఇస్తుంది.

# చిగుళ్ల ఆరోగ్యానికి పటిక



చిగుళ్లు దృఢంగా ఉన్నప్పుడే పళ్లు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. శరీరంలోని ప్రతి అవయవానికి రక్షణ వ్యవస్థ ఉంటుంది. అలాగే పళ్లకు చిగుళ్లకు కూడా. చిగుళుల గులాబీ రంగులో ఉంటే ఆరోగ్యంగా ఉన్నట్లు. లేదంటో ఏదో అనారోగ్యం ఉన్నట్లే. చిగుళ్ల నుంచి రక్తం కారడం, రంగు మారడం, కుంచించుకుపోవడం, పంటికీ, చిగుళ్లకి మధ్య గారపట్టడం, ఆకుపచ్చ లేదా నల్లని గారగా తయారవడం, చీము పట్టడం వంటి లక్షణాలు కనబడతాయి. నోటి నుండి దుర్వాసన వస్తుంది. వీటి కారణంగా పళ్లు బలహీనమై, కదిలిపోతాయి. పంటి పోటు కూడా వస్తుంది. రాత్రి పడుకునే ముందు, ఉదయం నిద్రలేవగానే పళ్లు తోముకోవాలి. నోట్లో హానికారకమైన బ్యాక్టీరియాలు ఎక్కువ. ఇవి రాత్రిపూట పళ్లలో మిగిలిన ఆహారంపై ఉండిపోయి పళ్ల అనారోగ్యానికి, చిగుళ్ల ఇన్‌ఫెక్షన్‌కి దారి తీస్తాయి. అందుకే రాత్రి పళ్లు తోముకోవడం తప్పనిసరి. అలాగే ఆహారం తిన్న ప్రతిసారి నోట్లో నీళ్లు పోసుకుని బాగా పుక్కిలించి ఉమ్మేయం మంచిది. దంతాల్ని ఆరోగ్యంగా ఉంచడంలో కాల్షియం కీలక పాత్ర పోషిస్తుంది. పాలు, పెరుగు, చీజ్, సోయా, రాగులు తీసుకోవాలి.పళ్లకు హానిచేసే బిస్కెట్లు, చాక్లెట్లు తీపిపదార్థాలు, మైదా వంటివి తగ్గించాలి. విటమిన్ సి ఉండే నిమ్మ, బత్తాయి, కమలాపండ్లు, అనాస, దానిమ్మ పండ్లను తీసుకోవాలి. రోజూ పళ్లు తోముకున్నా తరువాత చెంచా నువ్వుల నూనెతో చిగుళ్లపై మర్దన చేయాలి. చెంచా నువ్వులు నోట్లో వేసుకుని నెమ్మదిగా నమిలి తింటూంటే చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని నీళ్లలో కాస్త ఉప్పువేసి ఆ నీటిని పుక్కిలించి ఉమ్మేస్తే చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ఇప్పటికే చిగుళ్లు అనారోగ్యంగా ఉన్నవారు గ్లాసు నీళ్లలో చెంచా కరక్కాయ చూర్ణం వేసి కాచి, గోరువెచ్చగా అయిన తరువాత పుక్కిలించి ఉమ్మేయాలి. నిత్యం చేస్తే చిగుళ్ల నుంచి రక్తం కారడం, చీము పట్టడం వంటి సమస్యలు ఉండవు. చిగుళ్ల అనారోగ్యానికి పటిక భస్మం మంచి ఔషధం. పటిక ముక్కలను గిన్నెలో వేసి వేడిచేస్తే పాక్‌కార్న్‌గా పొంగుతాయి. చల్లారిన తరువాత వాటిని పొడి చేసి భద్రపరచుకోవాలి. గ్లాసు గోరువెచ్చని నీటిలో పావు చెంచా పటిక భ్మం వేసి, ఆ నీటితో రోజూ పుక్కిలిస్తే చిగుళ్ల అనారోగ్యాలు తగ్గుముఖం పడతాయి.




# గురూజీ వెంకీ.. దసరాకి ట్రీట్ ఇస్తారా..



విక్టరీ వెంకటేష్ తో రైటర్ గా పనిచేసిన త్రివిక్రం శ్రీనివాస్ డైరెక్టర్ అయ్యాక వర్క్ చేయడం కుదర్లేదు. వాళ్లే ఛాన్స్ తీసుకోలేదా లేదా అసలు అలా థింక్ చేయలేదా అన్నది తెలియదు కానీ త్రివిక్రం డైరెక్టర్ గా మారిన ఇన్నేళ్లకు వెంకటేష్ తో సినిమా కుదిరింది. వెంకీ టైమింగ్ కు త్రివిక్రం డైలాగ్స్ అదిరిపోతాయి. ఫైనల్ గా ఈ ఇద్దరి కాంబో సినిమా సెట్ అయ్యింది. రీసెంట్ గానే సినిమా సెట్స్ మీదకు వెళ్లింది. టీజర్ కంటెంట్ రెడీ.. గుంటూరు కారం తర్వాత త్రివిక్రం వెంకటేష్ తో సినిమా చేస్తున్నాడు. ఐతే ఈ సినిమా షూటింగ్ ఈమధ్యనే మొదలు కాగా అప్పుడే టీజర్ కంటెంట్ రెడీ అయ్యిందట. రాబోతున్న దసరాకి వెంకీ, త్రివిక్రం సినిమా నుంచి ఒక సర్ ప్రైజ్ టీజర్ వస్తుందని టాక్. దసరాకి ట్రీట్ ఇచ్చేలా ఈ టీజర్ ఉంటుందట. గురూజీ తో వెంకీ మామ కలిసి చేస్తున్న మొదటి ప్రాజెక్ట్ కాబట్టి సినిమాపై అంచనాలు హై ఉన్నాయి. రైటర్ గా ఉన్నప్పుడే వెంకటేష్ కి సూపర్ హిట్స్ అందించాడు త్రివిక్రం. ఇప్పుడు ఆయన డైరెక్షన్ లోనే సినిమా అంటే సంథింగ్ స్పెషల్ అని చెప్పొచ్చు. త్రివిక్రం వెంకటేష్ దసరాకి ఇచ్చే స్పెషల్ ట్రీట్ పై ఇప్పటికే ఆడియన్స్ లో ఒక రేంజ్ అంచనాలు ఏర్పడ్డాయి. వెంకటేష్ కూడా సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో 300 కోట్లు కలెక్ట్ చేసి అదరగొట్టాడు. త్రివిక్రం తో సినిమా కాబట్టి సరిగ్గా కుదిరితే మాత్రం ఇది కూడా బాక్సాఫీస్ దగ్గర సాలిడ్ వసూళ్లు తీసుకొచ్చే ఛాన్స్ ఉంటుంది. గురూజీ తో వెంకీ సింక్ బాగానే.. వెంకటేష్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సినిమాలు చేస్తే ఆ లెక్క వేరేలా ఉంటుంది. వెంకీ మామ టైమింగ్ ని పట్టుకుని సినిమా చేస్తే అది పక్కా సక్సెస్ అవుతుంది. ఆల్రెడీ గురూజీ తో వెంకీ సింక్ బాగానే ఉంటుంది కాబట్టి ఈ సినిమా తప్పకుండా ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా వచ్చి బాక్సాఫీస్ ని కళకళలాడేలా చేస్తుందని చెప్పొచ్చు. వెంకటేష్ త్రివిక్రం సినిమాను 2026 సమ్మర్ రిలీజ్ కి లాక్ చేశారు. హారిక హాసిని బ్యానర్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను చినబాబు నిర్మిస్తున్నారు. సినిమాలో మీనాక్షి చౌదరినే హీరోయిన్ గా తీసుకుంటున్నారని టాక్. నెక్స్ట్ సమ్మర్ కి ఒక మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ తో వెంకీ మామ అదరగొట్టేందుకు రెడీ అవుతున్నాడు. త్రివిక్రం ఈ సినిమా తర్వాత ఎన్ టీ ఆర్ తో మైథాలజీ మూవీ చేయాల్సి ఉంది. వెంకటేష్ సినిమా చేస్తూనే ఆ మూవీకి సంబందించిన పనులు కూడా చేస్తున్నారని తెలుస్తుంది.

# 33 అవతార్‌లో పవన్ కళ్యాణ్..!



పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు తెలుగు ప్రేక్షకులు అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం 'ఓజీ'. ఈ సినిమా షూటింగ్ పూర్తి అయ్యి చాలా రోజులు అవుతోంది. సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేయబోతున్న విషయం తెల్సిందే. ఇటీవల పవన్ నటించిన హరి హర వీరమల్లు సినిమా వచ్చింది. ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా ఓజీ సినిమాకు విపరీతమైన బజ్ క్రియేట్ అవుతోంది. సినిమా గురించి అదుగో ఇదుగో అంటూ తెగ ప్రచారం జరుగుతోంది. సాహో వంటి స్టైలిష్ యాక్షన్ సినిమాను అందించిన దర్శకుడు సుజీత్ ఈ సినిమాను రూపొందించిన విషయం తెల్సిందే. గత రెండు మూడు ఏళ్లుగా ఈ సినిమా వరుస వాయిదాలతో నలిగి పోతున్న విషయం తెల్సిందే. ఎట్టకేలకు పవన్ వీలు కల్పించుకుని టైం ఇచ్చి మరీ సినిమాను పూర్తి చేయడంతో హడావిడిగా విడుదల చేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సాధారణంగానే పవన్ కళ్యాణ్ రచ్చ రచ్చ చేస్తూ ఉంటారు. ఇప్పుడు పవన్ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు. అంతే కాకుండా ఓజీ వంటి ఓ మాస్ పవర్ ఫుల్ మూవీతో రాబోతున్నాడు. కనుక తమ అభిమాన నటుడికి ఏదైనా ప్రత్యేకంగా చేయాలి అనుకున్నారో ఏమో కానీ ఈ సినిమా విడుదల సమయంలో రచ్చ చేసేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నారు. విడుదలకు మరో రెండు వారాల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో థియేటర్ల వద్ద హడావిడి మొదలు అయింది. ఈ సినిమా విడుదల సందర్భంగా పవన్ ఫ్యాన్స్ భారీ కటౌట్లు ప్లాన్ చేస్తున్నారు. ప్రతి హీరో ఫ్యాన్స్, నిర్మాతలు కటౌట్స్‌ను ఏర్పాటు చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ ఓజీ సినిమా థియేటర్ వద్ద ఉండబోతున్న కటౌట్‌లు చాలా స్పెషల్ అంటూ పవన్ ఫ్యాన్స్ బల్ల గుద్ది మరీ బరాబర్ చెబుతున్నారు. ంశ్రీబనీ ఖీవజీట - కొత్త ప్రయోగం చేస్తున్న అఖిల్? కూకట్‌పల్లిలో భారీ కటౌట్‌ల ఏర్పాటు హైదరాబాద్ కూకట్‌పల్లి విశ్వనాథ్ థియేటర్ వద్ద ఏకంగా 33 కటౌట్‌లను పవన్ కళ్యాణ్ అభిమానులు ఏర్పాటు చేయబోతున్నారు. పవన్ కళ్యాణ్ ఇప్పటి వరకు అన్ని సినిమాల్లో నటించలేదు. కానీ కొన్ని పొలిటికల్ కటౌట్‌లు, కొన్ని గెస్ట్ రోల్స్ పోషించిన కటౌట్‌లను ఏర్పాటు చేయబోతున్నారు. ఇప్పటి వరకు పవన్ నటించిన ప్రతి సినిమా నుంచి ఒక కటౌట్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. జనసేనానిగా ఒక కటౌట్, ఉప ముఖ్యమంత్రిగా ఒక కటౌట్ ఇలా మొత్తంగా పవన్ కళ్యాణ్‌కి సంబంధించిన 33 కటౌట్‌లను ఏర్పాటు చేయడం ద్వారా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకోబోతున్నారు. ఒక్క హీరోకు 33 కటౌట్‌లను ఇప్పటి వరకు ఏ ఒక్క హీరోకు లేదా హీరోయిన్‌కి అభిమానులు పెట్టలేదు. కనుక పవన్ ఓజీ సినిమా విడుదల సందర్భంగా ఫ్యాన్స్ పెట్టబోతున్న కటౌట్‌లు రికార్డ్‌ను నమోదు చేయబోతున్నారు.

# 20 ఏళ్ల కెరీర్‌లో అభద్రత లేని దర్శకుడు!



సక్సెస్ అంటే చాలా మంది నిర్వచనం వేరు. పఠాన్ దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ నిర్వచనం వేరు. అతడు తనకు నచ్చిన సౌకర్యమైన సినిమా తీయడమే సక్సెస్ అని అన్నాడు. ఫలానా విజయవంతమైన సినిమాకి సీక్వెల్స్ తీస్తే అది సక్సెస్ అని అతడు నమ్మడం లేదు. వరుసగా భారీ యాక్షన్ చిత్రాలను తెరకెక్కిస్తున్న సిద్ధార్థ్ తదుపరి షారూఖ్ తో కింగ్ లాంటి మరో భారీ యాక్షన్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. కానీ యాక్షన్ జానర్ లో మాత్రమే సక్సెస్ ఉందని అతడు భావించడం లేదు. జమానా కాలంలో, తన ఆరంగేట్రం రొమాంటిక్ కామెడీలతో మొదలైంది. ఇప్పుడు కూడా తిరిగి తన జానర్ కి మారాలని అనుకుంటున్నట్టు సిద్ధార్థ్ చెప్పారు. తన కెరీర్ 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బాలీవుడ్ మీడియాలతో మాట్లాడుతూ అతడు చాలా ఆసక్తికర విషయాలను బహిర్గతం చేస్తున్నారు. 2005లో సైఫ్- ప్రీతి జింతా జంటగా 'సలామ్ నమస్తే' అనే రొమాంటిక్ కామెడీతో దర్శకుడిగా ఆరంగేట్రం చేసాడు సిద్ధార్థ్ ఆనంద్. 2013లో బ్యాంగ్ బ్యాంగ్ లాంటి భారీ యాక్షన్ సినిమాని తీసాడు. కానీ ప్రారంభ కెరీర్ లో అతడు వరుసగా రొమాంటిక్ కామెడీలను తెరకెక్కించి పాపులరయ్యాడు. తా రా రమ్ పమ్, బచ్నా ఏ హసీనో, అంజానా అంజాని వంటి రోమ్ కామ్ లు అతడికి మంచి పేరు తెచ్చాయి. కానీ బ్యాంగ్ బ్యాంగ్ తర్వాత వరుసగా భారీ యాక్షన్ చిత్రాలను తెరకెక్కించాడు. హృతిక్- టైగర్ ష్రాఫ్‌లతో వార్ లాంటి భారీ యాక్షన్ సినిమాతో బ్లాక్ బస్టర్ సాధించాడు. పఠాన్ లాంటి యాక్షన్ సినిమాతో షారూఖ్ కి భారీ కంబ్యాక్ ని ఇచ్చిన ఘనతను సిద్ధార్థ్ దక్కించుకున్నాడు. హృతిక్‌తో ఏరియల్ యాక్షన్ మూవీ ఫైటర్ ని తెరకెక్కించిన ఘనత అతడి సొంతం అయింది. అభద్రతాభావంతో ఏదైనా బ్లాక్ బస్టర్ సినిమాకి సీక్వెల్ తీయాలని సిద్ధార్థ్ అనుకోవడం లేదు. అతడు తిరిగి తన రొమాంటిక్ కామెడీ జానర్ కి రావాలని అనుకుంటున్నట్టు చెప్పాడు. తన మనసుకు నచ్చిందే చేస్తానని అంటున్నాడు. ఇతర దర్శకులతో పోలిస్తే, అతడి ఆలోచనలు వైవిధ్యంగా ఉన్నాయి. అందుకే నేడు భారతదేశంలోని అత్యుత్తమ దర్శకులలో ఒకరిగా సిద్ధార్థ్ ఆనంద్ ఎదిగారని భావించవచ్చు.



# ఎవరీ ధీరా రెడ్డి.. లిటిల్ "హార్ట్స్" దోచుకుందిగా!



సాధారణంగా కొంతమంది సెలబ్రిటీలు.. చేసేవి చిన్న పాత్రలే అయినా ఆ పాత్రలతో ప్రేక్షకులను ఇట్టే ఆకట్టుకుంటూ ఉంటారు. అంతేకాదు ఎక్కడికి వెళ్లినా ఆ పాత్రలే వీరికి మంచి ఇమేజ్ తెచ్చి పెడతాయి అనడంలో సందేహం లేదు. ఈ క్రమంలోనే ఇప్పటికే ఎంతోమంది సెలబ్రిటీలు హీరోయిన్లుగా.. హీరోలుగా చేయకపోయినా.. తమకి దొరికిన చిన్న పాత్రలతోనే ప్రేక్షకులను ఆకట్టుకొని ఓవర్ నైట్ లోనే సెలబ్రిటీలుగా మారిన వారు కూడా ఉన్నారు. అలాంటి వారిలో ధీరా రెడ్డి కూడా ఒకరు. 'లిటిల్ హార్ట్స్' మూవీలో ఒక చిన్న పాత్రలో కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. దీంతో ఈమెకు సంబంధించిన కొన్ని విషయాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అంతేకాదు ఈమె ఇంస్టాగ్రామ్ ఐడి పేజీని కూడా ఓపెన్ చేసి ఈమె బ్యాక్ గ్రౌండ్ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు ఫ్యాన్స్. మరి ఎవరీ ధీరా రెడ్డి.. లిటిల్ హార్ట్స్ మూవీలో అందరి హృదయాలు దోచుకున్న ఈ ముద్దుగుమ్మ బ్యాక్ గ్రౌండ్ ఏంటి అనే విషయాలు ఇప్పుడు చూద్దాం. 90'స్ బయోపిక్ ఫేమ్ మౌళి తనూజ్, తెలుగమ్మాయి శివాని నాగారం జంటగా వచ్చిన చిత్రం లిటిల్ హార్ట్స్. సెప్టెంబర్ 5వ తేదీన పెద్ద సినిమాలకు పోటీగా విడుదలైన ఈ సినిమా ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. ముఖ్యంగా శివ కార్తికేయన్ 'మదరాసి', అనుష్క 'ఘాటి' వంటి పెద్ద సెలబ్రిటీల చిత్రాల దాటిని కూడా తట్టుకొని చిన్న సినిమాగా విడుదలైన ఈ సినిమా.. ఆ రెండు చిత్రాల కంటే కూడా ఎక్కువ కలెక్షన్లు వసూలు చేస్తూ దూసుకుపోతోంది. ఇదిలా ఉండగా.. ఈ సినిమా క్లైమాక్స్ లో హీరోయిన్ చెల్లెలిగా కాసేపు క్యూట్ గా కనిపించి అందరి హార్ట్స్ దోచుకుంది. చిన్నది. దీంతో ఈమె ఎవరు అని అందరూ ఆరా తీయడం మొదలుపెట్టారు ఈమె ఎవరో కాదు.. ఈమె కూడా తెలుగమ్మాయి. 2018లో మిస్ తెలంగాణ ఫస్ట్ రన్నరప్ గా నిలిచింది. క్లాసికల్ డాన్సర్ గా పేరు సొంతం చేసుకున్న ఈమె మోడల్.. నటిగా కూడా ఇప్పుడిప్పుడే అవకాశాలు అందుకుంటుంది. అందులో భాగంగానే లిటిల్ హార్ట్స్ సినిమాతో ఇప్పుడు ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చేసింది ఈ ముద్దుగుమ్మ. ధీరారెడ్డి ఇంస్టాగ్రామ్ పేజ్ లో ఈమె షేర్ చేసిన ఫోటోలు చూస్తే మాత్రం పర్ఫెక్ట్ హీరోయిన్ పీస్ అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. ఒకవైపు చీర కట్టులో మరొకవైపు అందాలు ఆరబోస్తూ ఆడియన్స్ ను ఆకట్టుకుంది. పైగా ఇంస్టాగ్రామ్ లో కూడా భారీగానే ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇప్పుడు ఈ లిటిల్ హార్ట్స్ సినిమాతో ఈమెకు ఫాలోవర్స్ కూడా పెరిగే అవకాశాలు లేకపోలేదు అని చెప్పవచ్చు. ఏది ఏమైనా చిన్న పాత్ర దొరికినా సరే సరైన పాత్ర పడిందంటే మాత్రం ఖచ్చితంగా స్టార్ స్టేటస్ సొంతం చేసుకోవచ్చని ఇలాంటి ఎంతోమంది నిరూపిస్తున్నారు




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**